RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 299 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

మంగళవారం 14, మార్చి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## నాటునాటు పాట ఓ సంచలనం

### ఆస్కార్ వేదికనై కీరవాణి భావోద్వేగం



**లాస్ ఎంజిల్స్, మార్చి 13 (ప్రజామంటలు):** భారతీయ సినీ చరిత్రలో నాటు నాటు ఒక సంచలనం. కోట్లాది భారతీయుల కల నెలవేరింది. ఆస్కార్ షార్ట్‌లిస్ట్‌కు నామినేషన్ దక్కించుకున్న తొలి తెలుగు సినిమాగా రికార్డు నెలకొల్పిన ఆర్ఆర్ఆర్.. ఇప్పుడు ఒరిజినల్ సాంగ్ విభాగంలో నాటు నాటుగానూ ఆస్కార్ అందుకుని చరిత్ర సృష్టించింది. తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచ పటంపై నిల బెట్టింది. ప్రతీ తెలుగువాడు గర్వపడే క్షణ మిది. ఆస్కార్ అవార్డును సంగీత దర్శకుడు ఎమ్.ఎమ్ కీరవాణి, చంద్రబోస్ అందు కున్నారు.

మిగతా... 2లో

# వరించిన ఆస్కార్






- ఆస్కార్ వేదికపై 'నాటు'కున్న పాట
- ప్రపంచాన్ని మెప్పించిన తెలుగుపాట
- నాటునాటుకు ఒరిజినల్ సాంగ్ కింద ఆస్కార్
- అవార్డును అందుకున్న కీరవాణి,చంద్రబోస్
- ఉత్తమ చిత్రంగా ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్ ఎంపిక
- ఉత్తమ దర్శకుడు డానియెల్ క్వాన్, డానియెల్ షైనెర్ట్
- ఉత్తమ నటుడు బ్రెండన్ ఫ్రాసెర్ (ది వేల్)
- ఉత్తమ నటి మిషెల్ యో (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్)
- ఆస్కార్ పంటపై సర్వత్రా హర్షాతిరేకాలు



**లాస్ఎంజిల్స్, మార్చి 13 (ప్రజామంటలు):** ఆస్కార్ వేదికపై తెలుగు సినిమా సత్తా చాటింది. ప్రపంచ వేదికపై తెలుగు సినీ కీర్తిపతాక రెపరెపలాడింది. ఇన్నాళ్లకు వారికి భారతీయ సినిమా ప్రతిభ ఏంటో తెలిసింది. దర్శకధీరుడు రాజమౌళి సృష్టించిన ఆర్ఆర్ఆర్ చిత్రంలోని నాటునాటు పాట ఆస్కార్ గెల్చుకుంది. సగటు భారతీయుడు గర్వడేలా చేసింది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన క్షణం రానే వచ్చింది. ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో 'నాటు నాటు' పాటను ఆస్కార్ వరించింది. ఈ అవార్డుతో దేశంలోని ప్రముఖులు ఆనందం వ్యక్తం చేశారు. శుభాకాంక్షలు తెలిపారు. చిత్ర బృందాన్ని అభినందించారు. ఎమ్.ఎమ్ కీరవాణి, చంద్రబోస్ ఆస్కార్ అవార్డులు అందుకు న్నారు. ఖండాం తరాలకు వ్యాపించిన తెలుగోడి ప్రతిభకు ఆస్కార్ పట్టం కట్టింది. దర్శక దిగ్గజం రాజమౌళి తెరకెక్కించిన ఈ సినిమాలో రామ్‌చరణ్, ఎన్టీఆర్ నటించారు. ప్రపంచవ్యాప్తంగా 81 పాటలు ఆస్కార్‌కు ఎంట్రీ ఇవ్వగా.. తుది జాబితాలో ఐదు పాటలు ఆస్కార్‌కు షార్ట్ లిస్ట్ అయ్యాయి. నాటు నాటు తో పాటు టెల్ ఇట్ లైక్ ఏ ఉమెన్ (అప్లాజ్), హోల్డ్ మై హ్యాండ్ (టాప్‌గన్: మావెరిక్), లిఫ్ట్ మీ అప్ (బ్లాక్ పాంథర్), దిస్ ఈజ్ లైఫ్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్) పాటలు ఆస్కార్‌కు పోటీ పడగా.. నాటు నాటు పాట ఆస్కార్ గెలిచి చరిత్ర సృష్టించింది. ఇప్పటికే ఎన్నో ఇంటర్నేషనల్ అవార్డులు గెలుచుకున్న నాటు నాటు పాటకు ఇప్పుడు ఆస్కార్ రావడంతో భారతీయ సినీ ప్రేక్షకుల ఆనందానికి అవదుల్లేకుండా పోయాయి. ఇటీవలే ఆస్కార్ తర్వాత అత్యంత ప్రతిష్టాత్మక అవార్డుగా భావించే గోల్డెన్ గ్లోబ్ అవార్డును నాటు నాటు పాట గెలుచుకుంది. ఆ అవార్డు గెలుచుకున్న తొలి ఆసియా పాట ఇదే. రిహాన్నా పాడిన లిఫ్ట్ మి అప్, టేలర్ స్విఫ్ట్ పాడిన కరోలినా, లేడీ గాగా పాడిన హోల్డ్ మై హ్యాండ్ పాటలను వెనక్కి నెట్టి.. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో గోల్డెన్ గ్లోబ్ అవార్డును కైవసం చేసుకోవడం విశేషం. మరో ప్రతిష్మాత్మకమైన ఇంటర్నేషనల్ అవార్డు క్రిటిక్స్ చాయిస్‌ను కూడా నాటు నాటు దక్కించుకుంది. ఇందులో బెస్ట్ సాంగ్ అవార్డును నాటు నాటు సొంతం చేసుకోగా, ఉత్తమ విదేశీ భాషా చిత్రంగా ఆర్ఆర్ఆర్ నిలిచింది. ఉత్తమ పాట విభాగంలో హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్ అవార్డును నాటు నాటు సొంతం చేసుకున్నది. బెస్ట్ యాక్షన్ ఫిల్మ్, బెస్ట్ స్టంట్స్, ఉత్తమ అంతర్జాతీయ చిత్రం విభాగాల్లో ఆర్ఆర్ఆర్ సినిమా హెచ్‌సీఏ అవార్డులు దక్కించు కున్నది. బెస్ట్ సాంగ్ విభాగంలో హ్యూస్టన్ ఫిల్మ్ క్రికెట్ సొసైటీ అవార్డును కూడా నాటు నాటు కైవసం చేసుకున్నది.

మిగతా... 2లో

## తెలుగుభాష మట్టివాసనలకు అద్దంపట్టిన నాటునాటు

**తెలుగు సినిమా సత్తా చాటిన ఆస్కార్ అవార్డు**

**అభినందనలు తెలిపిన సిఎం కెసిఆర్, మంత్రులు**

**హైదరాబాద్,మార్చి13(ప్రజామంటలు):** ఆర్ఆర్ఆర్ సినిమా లోని 'నాటు నాటు' పాటకు ఉత్తమ ఒరిజనల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ అవార్డు రావడం పట్ల ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు హర్షం వ్యక్తంచేశారు. విశ్వ సినీయవనిక మీద ఒక తెలుగు సినిమా సత్తా చాటుతూ, ప్రపంచ చలనచిత్ర

మిగతా... 2లో



## ఆర్ఆర్ఆర్ బృందానికి ప్రధాని అభినందన

**అసాధారణ విజయమని పొగడిని మోడీ**

**తెలుగువారి సత్తాకు నిదర్శనమన్న వెంకయ్య**

**భారతదేశం గర్వించేలా చేశారన్న రాహుల్**

**న్యూఢిల్లీ,మార్చి13(ప్రజామంటలు):** ఇండియన్ సినిమా స్థాయిని మరో మెట్టు ఎక్కిస్తూ ఆస్కార్ అవార్డు అందుకున్న ట్రిపులార్‌కు ప్రశంసల వర్షం కురుస్తోంది. సినీ, రాజకీయ ప్రముఖులు

మిగతా... 2లో





## బండికి మహిళా కమిషన్ నోటీసులు

- 15న వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశం

**హైదరాబాద్,మార్చి13(ప్రజామంటలు):** బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ కు రాష్ట్ర మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 15న వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ ఆదేశించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై చేసిన వ్యాఖ్యలను సుమోటోగా తీసుకున్న కమిషన్ వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. ఇదే ఘటనపై బీఆర్ఎస్ నేతలు, మహిళా కార్పొరేటర్లు బండి సంజయ్ కు వ్యతిరేకంగా ఆందోళన చేశారు. బండి సంజయ్ క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేశారు. అయితే బీజేపీ మహిళా నేతలు మహిళ కమిషన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అసలు మహిళా కమిషన్ ఉందా అంటూ ప్రశ్నించారు. బండి సంజయ్ మాట్లాడినదాంట్లో తప్పేముందని ప్రశ్నించారు. గవర్నర్ పై ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు చేసినపుడు మహిళా కమిషన్ ఎక్కడ ఉందంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో కవిత ఒక్కరే మహిళనా? మిగతా వాళ్లు మహిళలు కాదా అంటూ ధ్వజమెత్తారు.

## టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు

- 9 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,మార్చి13(ప్రజామంటలు):** టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో ఇప్పటివరకు తొమ్మిది మందిని అరెస్టు చేశామని డీసీపీ స్పష్టం చేశారు. ఈ ఘటనలో ప్రధాన నిందితుడు టీఎస్పీఎస్సీ ఉద్యోగి ప్రవీణ్ అని, ఔట్ సోర్సింగ్



ఉద్యోగి రాజశేఖర్ అనే వ్యక్తి కలిసి ఈ పని చేశారని తేల్చారు. పాస్ వర్డ్ హ్యాక్ చేసి ఎగ్జామ్ పేపర్స్ ను డౌన్ లోడ్ చేశారన్నారు. వీరితో పాటు ఇటీవలే టీఎస్పీఎస్సీ పరీక్ష రాసి ఎంపికైన రేణుక అనే గురుకుల్ టీచర్ కూడా ఉన్నారని చెప్పారు. డౌన్ లోడ్ చేసిన పేపర్స్ ను రేణుక ఇంటికి తీసుకెళ్లిందని, ఆ తర్వాత అభ్యర్థులైన గోపాల్ నాయక్, శ్రీను నాయక్ లకు వాట్సాప్ లో వాటిని సెండ్ చేసిందని పోలీసులు తెలిపారు. రేణుక భర్త కూడా డీఆర్డీఏలో టెక్నికల్ విభాగంలోనే పని చేస్తాడని కూడా చెప్పారు. మార్చి 5న అసిస్టెంట్ ఇంజినీర్స్ ఎగ్జామ్ ఉండగా.. పరీక్షకు రెండు రోజుల ముందే పేపర్స్‌ను లీక్ చేశారని పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో ఇంకా ఏమేం పేపర్లు లీక్ అయ్యాయో పోలీసులు వెల్లడించారు.

## ఇక మరింత జోరుగా ప్రజల్లోకి బిఆర్ఎస్

- మరోమారు విజయమే లక్ష్యంగా వ్యూహం
- నిరంతరంగా ప్రజలతో మమేకం అయ్యేలా కార్యక్రమాలు
- 33 జిల్లాలకు ఇన్‌ఛార్జ్‌లను నియమించిన కెటిఆర్



**హైదరాబాద్,మార్చి13(ప్రజామంటలు):** తెలంగాణలో ఎన్నికలు సమిపిస్తున్న నేపథ్యంలో బిఆర్ఎస్ తన వ్యూహాలకు పదును పెడు తున్నది. మరోమారు విజయమే లక్ష్యంగా పావులు కదుపుతున్నది. ప్రజాక్షేత్రంలోకి వెళుతూ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నది. టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా మార్చి జాతీయ రాజకీయాల్లోకి వచ్చిన కేసీఆర్.. తెలంగాణలో మూడోసారి అధికారంలోకి రావటం ద్వారా ఘనమైన ఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్నారు. అందులో భాగంగా పార్టీ కార్యకర్తలు, ముఖ్యనాయకులు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారు. ఆదివారం జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ప్రత్యేకంగా టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన పార్టీ కార్య నిర్వహక అధ్యక్షుడు కేటీఆర్.. పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా అందరం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రతి పది గ్రామాలను ఒక యూనిట్‌గా తీసుకొని.. పట్టణాల్లోని డివిజన్లను కలుపుకొని పార్టీ సభ్యులతో ఎమ్మెల్యేలు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలన్నారు. ఈ మేరకు.. భారత రాష్ట్ర సమితి విస్తృతంగా చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. పార్టీ శ్రేణులు అందర్నీ ఏకం చేసేలా విస్తృతంగా చేపట్టనున్న ఆత్మీయ సమ్మేళనాలు, అంబేద్కర్ జయంతి ఉత్సవాలు, పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు, నియోజకవర్గ ప్రతినిధుల సభ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం కార్యక్రమాలను రానున్న మూడు నాలుగు నెలలపాటు పార్టీ విస్తృతంగా చేపట్టేందుకు నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమాలను అమలు చేసేందుకు ప్రత్యేకంగా పార్టీ తరఫున జిల్లాలకు ఇంఛార్జ్‌లను నియమించారు. ఈ ఇన్‌ఛార్జులు జిల్లా అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యేలతో ఆయా కార్యక్రమాల అమలును సమన్వయం చేస్తారని వెల్లడించారు. పార్టీ నియమించిన ఇంఛార్జ్ నేతలు..

మిగతా... 2లో

## ప్రజానాడి




## ఎన్నికలకు ముందే అభ్యర్థుల ప్రకటన

- ఉత్తర తెలంగాణపై కాంగ్రెస్ ఫోకస్
- రైతులను రాజు చేసి చూపుతామన్న రేవంత్

**నిజామాబాద్,మార్చి13(ప్రజామంటలు):** ఉత్తర తెలంగాణపై ఫోకస్ పెట్టినట్లు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పాదయాత్రలో ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ ముందుకు వెళుతున్నామని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యమని అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందుగానే అభ్యర్థులను ప్రకటిస్తామని తెలిపారు. భట్టి విక్రమార్క చేపట్టిన యాత్ర ఏఐసీసీ కార్యక్రమం.. దానికి తాను కూడా హాజరవుతానని చెప్పారు. బీఆర్ఎస్ –బీజేపీ వెస్ట్ బెంగాల్ తరహా రాజకీయం చేస్తున్నాయని ఆరోపించారు. కేసీఆర్ అవినీతిపై బీజేపీ చేస్తున్న ఆరోపణలు ఒక్కశాతమే ఉన్నాయని



పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కు రూ.వెయ్యి కోట్ల నిధులు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నిధులపై బీజేపీ సర్కార్ ఎందుకు స్పందించడం లేదని రేవంత్‌రెడ్డి నిలదీశారు. తెలంగాణ తల్లికి బంధ విముక్తిని కలిగించేందుకే తాను పాదయాత్ర చేస్తున్నానని, స్వయంపాలనతో కూడిన

మిగతా... 2లో




## పార్లమెంటు దృష్టిని మరల్చే కుట్ర

- అధికార పార్టీ తీరుపై ఖర్గే మండిపాటు
- దర్యాప్తు సంస్థల దుర్వినియోగంపై బిఆర్ఎస్ ఆగ్రహం
- పార్లమెంట్ ముందు బిఆర్ఎస్, ఆప్‌ల ఆందోళన

**న్యూఢిల్లీ,మార్చి13(ప్రజామంటలు):** పార్లమెంటులో అదానీ కుంభకోణం నుండి దృష్టి మరల్చేందుకు మోడీ ప్రభుత్వం

మిగతా... 2లో

## కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి

- కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలి
- కాళేశ్వరం అవినీతి నేడు ఢిల్లీలో షర్మిల ర్యాలీ

**హైదరాబాద్,మార్చి13(ప్రజామంటలు):** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని, దీనిపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు. 2జీ స్పెక్ట్రమ్, కోల్ స్కాం కంటే కాళేశ్వరం నిర్మాణం పెద్ద స్కామ్ అని

మిగతా... 2లో



## నాటునాటు పాట ఓ సంచలనం

మొదటి పేజీ తరువాయి..

అనంతరం ఎమ్.ఎమ్ కీరవాణి తన ఆనందాన్ని పాట రూపంలో వ్యక్తపరిచాడు. నా మదిలో ఒకే ఒక కోరిక ఉండేది. అదే ఆర్ఆర్ఆర్ ఆస్కార్ కైవసం చేసుకోవాలని. ఈ సినిమా భారతీయులను గర్వపడేలా చేసింది. నన్ను ప్రపంచ శిఖరాగ్రాన నిలబెట్టింది. థ్యాంక్యూ కార్తికేయ. ఇలానే మరిన్ని చిత్రాలు చేసి ఇలాంటి ఘనతలు సాధ్యమయ్యేలా చేయాలి' అంటూ వేదికపై ఎమోషనల్ అయ్యాడు కీరవాణి. ఇక చంద్రబోస్ 'నమస్తే' అంటూ తెలుగులో చెప్పాడు. నాటు నాటు పాటను అనౌన్స్ చేయగానే రాజమౌళి, ఆయన భార్య రమా సంతోషంతో భావోద్వేగానికి గురయ్యారు. కార్తికేయ దంపతులతో కలిసి గంతు లేశారు. నాటునాటు పాట రిచ్ నెస్‌కు కారణం రమ అని రాజమౌళి కొనియాడారు. ఈ పాటకు ఆమె కాస్ట్యూమ్ డిజైనర్ గా పనిచేశారు. ఇక నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు రావడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగి పోయింది. దీనితో పాటుగా ఈ సారి ఆస్కార్ అవార్డుల్లో ఎలిఫెంట్ విస్పరర్స్ అనే డాక్యుమెంటరి ఫిల్మ్‌కు కూడా అవార్డు వచ్చింది. ఇలా రెండు ఆస్కార్ అవార్డులు రావడంతో భారతీయ సినీప్రేక్షకుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

## టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడే ఏం చెప్పలేమని, ఫోరెన్సిక్ రిపోర్టు తర్వాతే అది తెలుస్తుందన్నారు. అసలు వీరంతా కలిసి ఈ పని ఎందుకు చేశారన్న విషయం ఇంకా తెలియదని చెప్పారు. గతంలో వీరు ఇంకా ఏమైనా అవకవతలు చేశారా అన్న కోణంలోనూ విచారణ చేస్తున్నామని పోలీసులు స్పష్టం చేశారు. ఇదిలావుంటే టీఎస్ పీఎస్ సీ పేపర్ లీక్ లో కీలక మలుపు చోటుచేసుకుంది. ఇప్పటికే పలు పరీక్షల పేపర్లు లీక్ కాగా.. మార్చి 5న జరిగిన అసిస్టెంట్ ఇంజినీర్ ఎగ్జామ్ పేపర్ కూడా లీక్ అయినట్లు పోలీసులు గుర్తించారు. ఎగ్జామ్ కు రెండు రోజుల ముందే పేపర్ లీక్ అయినట్లు గుర్తించారు. దీంతో ఈ పరీక్షను కూడా రద్దు చేసే యోచనలో టీఎస్ పీఎస్సీ ఉంది. 837 పోస్టులకు ఎగ్జామ్ జరిగింది. 68 వేల 257 మంది ఈ ఎగ్జామ్ రాశారు. మార్చి 5న జరిగిన అసిస్టెంట్ ఇంజనీర్ ఎగ్జామ్ పేపర్ లీక్ అయ్యిందంటూ తమకు మార్చి 11 టీఎస్ పీఎస్ సీ నుంచి తమకు ఫిర్యాదు వచ్చిందని పోలీసులు తెలిపారు. ప్రవీణ్ తో పాటు రాజశేఖర్ అనే వ్యక్తి పేపర్ లీక్ చేసినట్లు చెప్పారు. పాస్ వర్డ్ హ్యాక్ చేసి పేపర్లు డౌన్ లోడ్ చేసినట్లు వెల్లడించారు పోలీసులు.

## పార్లమెంటు దృష్టిని మరల్చే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

యత్నిస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ధ్వజమెత్తారు. పార్లమెంట్ రెండో విడత బ్జడెట్ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభం కాగానే... రాహుల్ అంశం తీసుకుని రావడం సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేసే, నాశనం చేసే మోడీ ప్రభుత్వం ఇప్పుడు కాపాడాలంటూ మాట్లాడు తున్నారని మల్లికార్జున్ ఖర్గే ఎద్దేవా చేశారు. అదానీ కుంభకోణంపై విచారణకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)ని నియమించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తూనే ఉంటుందని ఖర్గే అన్నారు. ఆప్, బిఆర్ఎస్‌లు కాంగ్రెస్‌కు మద్దతునిచ్చాయి. దర్యాప్తు సంస్థల దుర్వినియోగానికి వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగుతాయని బిఆర్ఎస్ పేర్కొంది. అయితే తృణమూల్ కాంగ్రెస్ మాత్రం కాంగ్రెస్‌కు దూరంగా ఉంది. ఇదిలావుంటే కేంద్ర ప్రభుత్వ వైఖరిపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే మరోసారి ఆగ్రహం వ్యక్తంచేశారు. మోదీ పాలనలో న్యాయశాస్త్ర నియమాలను తుంగలో తొక్కారని, ప్రజాస్వామ్యం కూనీ అవుతున్నదని ఆయన మండిపడ్డారు. అదానీ అంశంపై విపక్షాల ఆందోళనలతో ఉభయసభలు మధ్యాహ్నానికి వాయిదా పడిన అనంతరం ఖర్గే పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. మోదీ ప్రభుత్వం దేశాన్ని నియంతృత్వ ధోరణితో నడిపిస్తు న్నదని, పైగా ప్రభుత్వ పెద్దలు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటారని ఖర్గే ఎద్దేవా చేశారు. గౌతమ్ అదానీ స్టాక్స్ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ కోసం తాము డిమాండ్ చేస్తున్నామని, అయితే తాము ఆ అంశాన్ని లేవనెత్తినప్పుడల్లా మైకులు కట్ చేస్తున్నారని, దాంతో గందరగోళం నెలకొనడం సభను వాయిదా వేయడం జరుగుతున్నదని ఆయన ఆరోపించారు. మరోవైపు దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తుందంటూ బీఆర్ఎస్, ఆప్ ఎంపీలు పార్లమెంట్ భవనం ఎదుట ఆందోళన చేపట్టారు. కేంద్రం దాదాగిరి చెల్లదంటూ ఎంపీలు స్లోగన్లు వినిపించారు. ఆదానీపై హిండెన్ బర్గ్ ఇచ్చిన నివేదికపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లోక్ సభ, రాజ్యసభలో నిరసన తెలుపుతామన్నారు. పార్లమెంట్ లోఅనుసరించాల్సిన వ్యూహంపై 16 ప్రతిపక్ష పార్టీలు ప్రత్యేకంగా సమావేశం కాగా బీఆర్ఎస్ మాత్రం హాజరుకాలేదు. మరోవైపు పార్లమెంట్ రెండో విడత సమావేశాలు మొదలయ్యాయి. ఏప్రిల్ ఆరుతో పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు ముగియనున్నాయి. బీఆర్ఎస్ ఎంపీల ఆందోళనలతో పార్లమెంట్ దద్దరలిల్లింది. ఈడీ, సీబీఐలను కేంద్రం దుర్వినియోగం చేస్తున్నట్లు బీఆర్ఎస్ ఎంపీలో లోక్‌సభలో ఆందోళనకు దిగారు. ఈ అంశంపై చర్చ చేపట్టాలని వాయిదా తీర్మానం ఇచ్చారు. కేంద్రం తీరును నిరసిస్తూ విపక్షాలు నినాదాలు చేశాయి. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో లోక్‌సభను స్పీకర్ బిర్లా మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా వేశారు. పార్లమెంట్ విగ్రహం ముందు కూడా విపక్షాలు ధర్నా చేపట్టాయి.

## కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. కాళేశ్వరంపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ.. 14వ తేదీ మంగళవారం ఉదయం ఢిల్లీలోని జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వరకూ ర్యాలీగా వెళ్లాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నిర్ణయించిందని షర్మిల చెప్పారు. అనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి రూ.38 వేల 500 కోట్ల వ్యయంతో అంబేద్కర్ ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టును రూపొందించారని, దీని ద్వారా 16 లక్షల 40 వేల ఎకరాలకు నీళ్లు అందించాలని ప్లాన్ చేశారని వైఎస్ షర్మిల చెప్పారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రీ డిజైనింగ్ పేరుతో ఒక లక్షా 20 వేల కోట్ల రూపాయలను ప్రాజెక్టుపై ఖర్చు పెట్టి ... కేవలం 18 లక్షల 25 వేల 700 ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇచ్చేలా నిర్మాణం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం నిర్మాణం అట్టర్ ఫ్లాప్ అయిన ప్రాజెక్టు అని మండిపడ్డారు.

కాళేశ్వరం ప్రాజెక్టును కమిషన్ల కోసమే కట్టారని వైఎస్ షర్మిల ఆరోపించారు. ఇది అవసరం లేని ప్రాజెక్టన్నారు. ప్రాజెక్టు నిర్మాణంపై ముఖ్యమంత్రి హోదాలో ఉన్న కేసీఆర్ పచ్చి అబద్దాలు చెబుతున్నారని ఆరోపించారు. రీ డిజైనింగ్ పేరుతో ప్రాజెక్టు ఖర్చును మూడింతలు పెంచారని ఆందోళన వ్యక్తం చేశారు. 'కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి లేదంటారా..? విచారణ జరగవద్దంటారా..? కనీసం క్వాలిటీ అయినా ఉందా..?' అని ప్రశ్నించారు. గతంలో గోదావరి నదికి ఎంత పెద్ద వరద వచ్చినా స్థానిక రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కావని, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం వల్ల బ్యాక్ వాటర్ తో రైతుల పంటలు ముప్పునకు గురవుతున్నాయని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. బ్యాక్ వాటర్ తో నష్టపోయిన ఏ ఒక్కరైతుకు అయినా నష్టపరిహారం చెల్లించారా...? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో చేపట్టిన 80 శాతం ప్రాజెక్టులను ఒకే ఒక కాంట్రాక్టర్ కు ఇవ్వడంలో ఉన్న ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. దీనిపై ప్రతిపక్షాలు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటైనా సీఎం కేసీఆర్ నెరవేర్చారా.. అని మండిపడ్డారు.

తాను రాష్ట్ర ప్రజల కోసమే పోరాటం చేస్తున్నానని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. మార్చి 14న తాము తలపెట్టిన ర్యాలీకి తెలంగాణ ఎంపీలు మద్దతు తెలపాలని వైఎస్ షర్మిల కోరారు. మరోవైపు.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కవితకు మంత్రులు, ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎలా మద్దతు తెలుపుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో ప్రతిపక్షాలకు గొంతు విప్పే అవకాశం లేకుండా పోయిందన్నారు. తనను రాష్ట్ర ప్రభుత్వం పాదయాత్ర చేసుకోనివ్వడం లేదన్నారు. పాదయాత్ర చేయకుండా చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

# వరించిన ఆస్కార్



మొదటి పేజీ తరువాయి..

ఒరిజినల్ సాంగ్ విభాగంలో ఆన్‌లైన్ ఫిల్మ్ క్రిటిక్స్ సొసైటీ అవార్డును సైతం ఈ పాట సొంతం చేసుకోవడం గమనార్హం. ఎమ్.ఎమ్ కీరవాణి స్వరపరిచిన నాటు నాటు పాటకు చంద్రబోస్ సాహిత్యం అందించాడు. కాల భైరవ, రాహుల్ సిప్లీగంజ్ కలసి ఈ పాటను ఆలపించారు. ప్రేమ్ రక్షిత్ స్వరాలు సమకూర్చాడు. ఈ పాటకు కాస్ట్యూమ్



డిజైనర్‌గా రమా రాజమౌళి పనిచేసింది. ఇంతకుముందు సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందించిన స్లమ్‌డాగ్ మిలియనీర్ సినిమాలోని 'జయహో' పాటకు ఆస్కార్ వచ్చింది. దీనిని హాలీవుడ్ దర్శకుడు డానీ బోయల్ తెరకెక్కించారు. అమెరికాలోని లాస్ ఏంజిలస్‌లో జరిగిన ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు సినీ లెజెండ్స్ హాజరయ్యారు. 23 విభాగాల్లో ఈ సారి అవార్డులను ప్రకటించగా 'ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్' అనే చిత్రం ఏకంగా ఏడు అవార్డులను సొంతం చేసుకుంది. ఉత్తమదర్శకుడు, ఉత్తమచిత్రం, ఉత్తమనటి అవార్డులు ఆ చిత్రానికే దక్కాయి. ఇక మన దేశం నుంచి నామినేట్ అయిన త్రిబుల్ ఆర్ చిత్రం ఉత్తమ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో 'నాటు నాటు'పాటకు ఆస్కార్ దక్కించుకుంది. మరోవైపు ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్ విభాగం నుంచి 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' అవార్డును సొంతం చేసుకుంది. ఈ ఏడాది ఆస్కార్ బరిలో నిలిచిన భారతీయ డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్ 'ఆల్ దట్ బ్రీత్స్' అవార్డును దక్కించుకోలేక పోయింది. శౌనకర్‌సేన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఆస్కార్ అవార్డు తుది జాబితాలో ఎంపికైంది. అయితే నవానీకి ఈ అవార్డు దక్కింది. కేటగిరీల వారీగా అవార్డు పొందిన చిత్రాల పూర్తి వివరాలు ఇలావున్నాయి. ఉత్తమ చిత్రంగా ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్ ఎంపికయ్యింది. ఉత్తమ దర్శకుడు డానియెల్ క్వాన్, డానియెల్ ఫైరనెర్ట్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్), ఉత్తమ నటుడు: బ్రెండన్ ఫ్రాసెర్ (ది వేల్), ఉత్తమ నటి: మిషెల్ యో (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్), ఉత్తమ ఒరిజినల్ సాంగ్: నాటు నాటు (ఆర్ఆర్ఆర్), ఉత్తమ సహాయ నటుడు: కి హుయ్ క్వాన్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్), ఉత్తమ సహాయ నటి: జామీ లీ కర్టిస్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్), బెస్ట్ కాస్ట్యూమ్ డెజైన్: రూథ్ కార్టర్ (బ్లాక్ పాంథర్: వకండా ఫరెవర్), ఉత్తమ స్క్రీన్‌ప్లే: డానియెల్ క్వాన్, డానియెల్ స్కీనెర్ట్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్), ఉత్తమ సినిమాటోగ్రఫీ: జేమ్స్‌ఫ్రెండ్ (ఆల్ క్వైట్ ఆన్‌ది వెస్టర్న్ ఫ్రంట్),ఉత్తమ ఎడిటర్: పాల్ రోజర్స్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్),ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ : ఆల్ క్వైట్ ఆన్ ది వెస్టర్న్ ఫ్రంట్ (జర్మనీ),డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్ : అలెక్సీ నవానీ,బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్: ఎలిఫెంట్ విస్పరర్స్, బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్ : క్రిస్టియన్ ఎం గోల్డ్ బెక్ ( ఆల్ క్వైట్ ఆన్ ది వెస్టర్న్ ఫ్రంట్), బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్ : అవతార్ 2 (అవతార్: ది వే ఆఫ్ వాటర్),బెస్ట్ సౌండ్ : టాప్‌గన్: మావెరిక్, బెస్ట్ మేకప్ అండ్ హెయిర్ స్టైల్: ది వేల్, బెస్ట్ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్: పినాషియో,లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్: ఏన్ ఐరిష్ గుడ్‌బై, యానిమేటెడ్ షార్ట్ ఫిల్మ్: ద బాయ్, ద మోల్, ద ఫాక్స్, అండ్ ది హార్స్, ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే: షెరా పాల్లే (ఉమెన్ టాకింగ్), ఒరిజినల్ స్కోర్: బ్రెటెల్‌మాన్ (ఆల్ క్వైట్ ఆన్ ది వెస్టర్న్ ఫ్రంట్)లకు దక్కాయి.

# తెలుగుభాష మట్టివాసనలకు అద్దంపట్టిన నాటునాటు

మొదటి పేజీ తరువాయి..

రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మ కంగా భావించే ఆస్కార్ అవార్డును గెలుచుకోవడం తెలుగువారిగా మనందరికీ గర్వకారణమని సీఎం కేసీఆర్ అన్నారు. ఆస్కార్ అవార్డు పొందిన 'నాటు నాటు' పాటలో పొందుపరిచిన పదాలు.. తెలంగాణ సంస్కృతికి, తెలుగు ప్రజల రుచి, అభిరుచికి, ప్రజా జీవన వైవిధ్యానికి అద్దం పట్టాయని తెలిపారు. తెలుగు భాషలోని మట్టి వాసనలను, ఘాటును ఈ పాట ద్వారా గొప్పగా వెలుగులోకి తెచ్చిన రచయిత, నాటి ఉమ్మడి వరంగల్ నేటి జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరిగె గ్రామ బిడ్డ చంద్రబోస్‌ను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణికి , కూర్పులో భాగస్వాములైన దర్శకుడు రాజమౌళి, గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ, నటులు రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్, కొరియోగ్రాఫర్ ప్రేమ్‌రక్షిత్, సినిమా నిర్మాత డీవీవీ దానయ్య, ఇతర సాంకేతిక సిబ్బందికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. నిర్మాణ విలువల పరంగాను, సాంకేతికంగాను హాలీవుడ్‌కు ఏమాత్రం తీసిపోని విధంగా తెలుగు సినిమా పరిశ్రమలో చిత్రాలు రూపొందుతుండటం గొప్ప విషయమని సీఎం



అన్నారు. ఆస్కార్ అవార్డుతో తెలంగాణ కేంద్రంగా, హైదరాబాద్ గడ్డమీద దినదినాభి వృద్ధి చెందుతున్న తెలుగు సినిమా పరిశ్రమ కీర్తి దిగంతాలకు వ్యాపించిందని పేర్కొన్నారు. ఈ అవార్డు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకే కాకుండా తెలుగు, ద్రావిడ భాషలకు, యావత్తు భారత దేశానికి గర్వకారణం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సినీ ప్రేక్షకులకు ఇది పండుగ రోజనీ, తెలుగు సినిమా పరిశ్రమ ఎదుగుదలకు తెలంగాణ ప్రభుత్వ కృషి ఫలించిందని ఆనందం వ్యక్తం చేశారు. తెలుగు సినీపరిశ్రమ అభివృద్ధి, విస్తరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటునందిస్తున్నదనీ, కరోనా కాలంలో కష్టాలు చుట్టిముట్టిన తెలుగు సినిమా పరిశ్రమకు ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు అందించిన విషయాన్ని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆస్కార్ అవార్డు స్ఫూర్తితో తెలుగు సినిమా పరిశ్రమ భవిష్యత్తులోనూ ఇదే ఒరవడిని కొనసాగించాలని, వైవిధ్యంతో కూడిన కథలతో, ప్రజా జీవితాలను ప్రతిబింబించే సినిమాలు మరిన్ని రావాలని సీఎం కేసీఆర్ ఆకాంక్షించారు. ఆస్కార్ అవార్డు గెలుచుకున్న ఆర్ఆర్ఆర్ చిత్ర యూనిట్ కు రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అభినందనలు తెలిపారు. నాటు నాటు పాట తెలంగాణ సినిమాని, సంస్కృతిని విశ్వవ్యాప్తం చేసిందని పేర్కొన్నారు. నాటు నాటు పాట రాసిన చంద్రబోస్, పాడిన రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవకు, నేపథ్య సంగీతం అందించిన కీరవాణి, డైరెక్టర్ రాజమౌళికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. నాటు నాటుపాట ప్రపంచాన్ని ఆకర్షించ డానికి కీలక భూమిక వహించిన కథానాయకులు రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్, కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్‌ను మంత్రి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యంగా చంద్రబోస్ మా ఉమ్మడి వరంగల్ జిల్లా ముద్దు బిడ్డ కావడం మాకు గర్వంగా ఉందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాతే, సీఎం కెసిఆర్ గారి ప్రోత్సాహంతో తెలుగు సినీ పరిశ్రమకు అన్ని విధాలుగా అండదండలు పుష్కలంగా లభిస్తున్నాయని చెప్పారు. భవిష్యత్తులోనూ ఇంకా మంచి సినిమాలు తీసి ప్రపంచ ఖ్యాతిని తెలంగాణకు, తద్వారా దేశానికి అందేలా కృషి చేయాలని మంత్రి ఎర్రబెల్లి ఆకాంక్షించారు. అలాగే, ఆస్కార్ బరిలో బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ ఫిలిమ్స్ కేటగిరిలో గెలిచిన మరో సినిమా ఎలిఫెంట్ విష్పరర్స్ చిత్ర యూనిట్ ని కూడా ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అభినందించారు. తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లిన ఆర్ఆర్ఆర్ చిత్ర బృందానికి తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు పాటకు బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ అవార్డ్ రావడం తెలుగు చిత్ర పరిశ్రమకు, భారతీయ చిత్ర పరిశ్రమకు గర్వకారణమని ఆయన అన్నారు.

ంనాటు నాటు పాట రచయిత చంద్రబోస్, పాటపాడిన రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ, సంగీతం అందించిన ఎంఎం కీరవాణి, చిత్ర దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి, హీరోలు జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఇంకా మంచి చిత్రాలను నిర్మిస్తూ తెలుగు సినీ పరిశ్రమ ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో నిలబెట్టాలని ఆయన సూచించారు.

### ఆర్ఆర్ఆర్ బృందానికి

## ప్రధాని అభినందన

మొదటి పేజీ తరువాయి..

సంగీత దర్శకుడు కీరవాణి, రచయిత చంద్రబోస్‌ను ప్రశంసలతో ముంచెత్తున్నారు. ఇక దేశ వ్యాప్తంగా సినీ ప్రేక్షకులు సంబురాలు చేసుకుంటున్నారు. ముఖ్యంగా తెలుగు వారి ఆనందానికి అవధులే లేకుండా పోతోంది. సినిమా ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులు ఇది తెలుగువారి విజయంగా గర్వపడుతున్నారు. ఇదిలా ఉంటే ఆస్కార్ అవార్డులపై తాజాగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ సైతం ట్రిపులార్ చిత్రయూనిట్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. నాటు నాటు సాంగ్‌కు ఆస్కార్ దక్కడంపై ట్వీట్ చేసిన ప్రధాని.. 'ఇది అసాధారణం. నాటు నాటు పాటకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ దక్కింది. ఇది రాబోయే సంవత్సరాల్లో ఎప్పటికీ గుర్తుండిపోయే పాట అవుతుంది. ఆర్ఆర్ఆర్ చిత్రబృందానికి అభినందనలు. భారతదేశం గర్వంతో ఉప్పొంగుతుంది' అంటూ ప్రధాని ట్వీట్ చేశారు. మరోవైపు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు రాజమౌళిని అభినందించారు. తెలుగు సినామాను అంతర్ఆజతీయ వేదికపై తలెత్తుకునేలా చేశారని కీర్తించారు. తెలుగువారి సత్తా రుజువయ్యిందన్నారు. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో నాటు నాటుకు ఆస్కార్ రావడంపై ఆర్ఆర్ఆర్ సినిమా బృందానికి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అభినందనలు తెలియచేశారు. 'నాటునాటు పాటకు ప్రపంచమంతా డ్యాన్స్ చేస్తోంది. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో ఆస్కార్ గెలిచినందుకు కీరవాణి, చంద్రబోస్ లకు కంగ్రాద్యులేషన్స్. భారతదేశం గర్వపడేలా సినిమాను చిత్రీకరించిన డైరెక్టర్ రాజమౌళితోపాటు ఆయన మూవీ టీంకు శుభాకాంక్షలు'అని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్ కేటగిరీలో ఆస్కార్ అవార్డు గెలుచుకున్న ది ఎలిఫెంట్ విస్పర్స్ సినిమాకు రాహుల్ గాంధీ శుభాకాంక్షలు తెలియజేశారు. వన్యప్రాణుల సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఇద్దరు మహిళలు తెరకెక్కించిన అద్భుతమైన సినిమా ఇది అంటూ ట్వీట్ చేశారు.



## ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాలు

**రాహుల్ వ్యాఖ్యలపై క్షమాపణలకు రాజ్‌నాథ్ డిమాండ్**

**ఉభయ సభల్లో గందరగోళంతో వాయిదా**

**న్యూఢిల్లీ,మార్చి13(ప్రజామంటలు):** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో సెషన్ సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఉభయ సభల్లో తొలిరోజే ఆదానీ, దర్యాప్తు సంస్థల తీరుపై సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో ఉభయ సభలు మధ్యాహ్నం వరకు వాయిదా పడ్డాయి. పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. లండన్‌లో భారత ప్రజాస్వామ్యంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పార్లమెంట్ ఖండించాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. రాహుల్‌గాంధీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్‌లో ప్రజాస్వామ్యం దాడికి గురవుతోందం టూ లండన్‌లో రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. బిజెపి రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని సిబిఐ, ఇడి వంటి కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా చేయిస్తున్న దాడులు, అదానీ అక్రమాలు, ప్రజలు ఎదుర్కొంటున్న అధిక ధరలు, నిరుద్యోగం, ఉపాధి వంటి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రతిపక్షాలు సిద్ధం అయ్యాయి. ఈ సమావేశాలు ఏప్రిల్ 6 వరకు జరగనున్నాయి. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఆయన క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఈ సభలో సభ్యుడైన రాహుల్‌గాంధీ లండన్‌లో భారత్‌ను అవమానించారని, ఆయన వ్యాఖ్యలను సభలోని సభ్యులందరూ ఖండించాలని, దేశ ప్రజలకు రాహుల్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నానని రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో పేర్కొన్నారు. విదేశీ గడ్డపై భారత ప్రజాస్వామ్యాన్ని ఓ సీనియర్ నేత అవమానించడం సిగ్గు చేటని రాజ్యసభలో కేంద్ర మంత్రి పీయూష్‌గోయల్ పేర్కొన్నారు.

# ఇక మరింత జోరుగా ప్రజల్లోకి బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

ఆయా జిల్లాల మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో వెంటనే సమావేశమై పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన ప్రణాళిక వాటి అమలుపై చర్చించాలని కేటీఆర్ సూచించారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 33 జిల్లాలకు ప్రత్యేక బృందాలను ప్రకటించారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను ఈ ప్రత్యేక బృందాలు సమన్వయం చేయనున్నాయి. స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలతో ప్రత్యేక బృందాలు సమావేశం కానున్నాయి. సమావేశాలు, ప్రణాళికల అమలుపై వారితో చర్చించాలని ప్రత్యేక బృందాలను కేటీఆర్ ఆదేశించారు. ఇందులో భాగంగా విస్తృతంగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని ఆదేశించారు.

33 జిల్లాల ప్రత్యేక బృందాల వివరాలు..ఇలా ఉన్నాయి. హైదరాబాద్– సీనియర్ నాయకుడు డా. దాసోజు శ్రావణ్, మేడ్చల్ మల్కాజ్‌గిరి– ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, వికారాబాద్ –ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి – ఎమ్మెల్సీ ఎల్. రమణ, వనపర్తి, జోగులాంబ గద్వాల ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవీందర్ రావు, నాగర్ కర్నూల్ – ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మహబూబ్ నగర్, నారాయణపేట – ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి,సిద్ధిపేట –పార్టీ జనరల్ సెక్రటరీ బోడకుంట్ల వెంకటేశ్వర్లు, రంగారెడ్డి – ఎమ్మెల్సీ వెంకట్ రామ్ రెడ్డి, మెదక్ – ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, నల్లగొండ– ఎమ్మెల్సీ కడియం శ్రీహరి యాదాద్రి భువనగిరి – ఎమ్మెల్సీ డా. యాదవ రెడ్డి, సూర్యాపేట – కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల – ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జగిత్యాల పార్టీ సెక్రటరీ కోలేటి దామోదర్ పెద్దపల్లి – కార్పొరేషన్ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, భూపాలపల్లి, ములుగు – మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, హనుమకొండ, వరంగల్ ప్రభుత్వ విప్ ఎమ్. ఎస్ ప్రభాకర్, జనగామ – ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మహబూబాబాద్–మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, నిర్మల్, ఆదిలాబాద్ – ఎమ్మెల్సీ వి. గంగాధర్ గౌడ్, మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్ –మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, కామారెడ్డి – ఎమ్మెల్సీ దండే విఠల్, నిజామాబాద్ –ఎమ్మెల్సీ బండ ప్రకాష్,ఖమ్మం –ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, బద్రాద్రి కొత్తగూడెం – ఎమ్మెల్సీ భానుప్రసాద్‌లను నియమించారు. వీరంతా జిల్లా నేతలను సమన్వయం చేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళతారు.

# ఎన్నికలకు ముందే అభ్యర్థుల ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

సామాజిక తెలంగాణ కాంగ్రెస్ లక్ష్యమని చెప్పారు.

కేసీఆర్ పాలనలో తెలంగాణలో మద్యం ఆదాయం భారీగా పెరిగింది. రైతుబంధు డబ్బులన్నీ బెల్టు షాపులకే వెళ్తున్నాయి. తెలంగాణ మోడల్ అంటే 3 వేల వైన్ షాపులు, 60 వేల బెల్టు షాపులు... ఇదేనా కేసీఆర్ చెబుతున్న తెలంగాణ మోడల్' అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే రైతు సమస్యల పరిష్కారం కోసం రైతు కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని పునరుద్ఘాటించారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌ను ఒక అగ్రిమెంట్‌గా భావిస్తూ.. దాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తాం. ఈ విషయంలో ఇప్పటికే పార్టీ అగ్ర నేత రాహూల్‌గాంధీ హామీ ఇచ్చారు' అని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పంటల బీమా పథకాన్ని ప్రవేశ పెడతామని చెప్పారు. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, ఇందిరమ్మ రైతు భరోసా కింద భూమిలేని రైతులకు రూ.12 వేలు ఇస్తామని, ప్రత్యేక పసుపు బోర్డును ఏర్పాటు చేసి రైతులను ఆదుకుంటామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని ప్రకటించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చేలా చూస్తామన్నారు. పసుపు పంట క్వింటాకు రూ. 12వేలు, మొక్కజొన్న క్వింటాకు రూ.2500 మద్దతు ధర ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతీ పేదవాడికి ఇళ్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు ఇవ్వడంతో పాటు ఆరోగ్య శ్రీ ద్వారా ఐదు లక్షల వరకు ప్రభుత్వమే వైద్య ఖర్చు భరించే విధంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. పేదలకు రూ.500కే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తామని, ఏడాదిలోగా 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేస్తామని ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమా పథకాన్ని అమలు



చేయకపోవడం వల్లే రైతుల ఆత్మహత్యలు పెరిగాయని రేవంత్‌రెడ్డి విమర్శించారు. రైతులు బతికుండగా ఆదుకోని సర్కారు.. చనిపోయాక రైతు బీమా ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో 2014 నుంచి 2023వ సంవత్సరం వరకు రైతులు ఎలా మోసపోయారో ఒకసారి ఆలోచించాలని కోరారు. కేసీఆర్‌పై కోపంతో బీజేపీవైపు చూస్తే పెనంమీద నుంచి పొయ్యిలో పడ్డట్టే అని అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో పసుపుబోర్డు తెస్తానని బాండ్‌పేపర్ రాసిచ్చిన ఎంపీ అర్వింద్ మాట తప్పారని విమర్శించారు. ఆర్మూర్ రైతు దీక్ష తనను రాజకీయంగా ఒక మెట్టు ఎక్కేలా చేసిందన్నారు. నిజామాబాద్ జిల్లాలో మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గణెళిశ్‌గుప్తా, జీవన్‌రెడ్డి ఇసుక దోపిడీ చేస్తూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పసుపు, అల్లం, ఇతరపంటలను మహిళా గ్రూపుల ద్వారా కొనుగోలు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించి.. ఆ తర్వాత పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ రైతు ఉచితాలు కోరుకోవడం లేదని, పంటలకు మద్దతు ధర కల్పించాలని కోరారు. రైతుబంధు ఇస్తూ సబ్సిడీలను ఎత్తివేయడం వల్ల భారీగా రైతులపై భారం పడుతోందన్నారు. అలాగే పంటకు మద్దతు ధర కల్పించేందుకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని వారు రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు.



కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని పార్లమెంట్ లో బిల్లు పెట్టాలని కేంద్ర న్యాయ శాఖ మంత్రి రాందాస్ అతవాలే కు డా. జేరిపోతుల పరుశురామ్ వినతి పత్రం అందజేత

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

**ఎల్కతుర్తి మార్చి 13 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో ఎల్కతుర్తి జాగృతి మండల అధ్యక్షుడు గొడిశాల విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా కేక్ కట్ చేసి కవిత కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలో ఎంపీపీ మేకల స్వప్న, ఎంపీటీసీ కడారి రాజు, జాగృతి రాష్ట్ర నాయకులు మూల రాములు గౌడ్ ,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగం రాజు, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గొడిశాల వినయ్ కుమార్ గౌడ్, వొడితల యువసేన అధ్యక్షుడు చిట్టి గౌడ్, బిఆర్ఎస్ యూత్ గ్రామ శాఖ అధ్యక్షుడు అంచనగిరి స్వామి, ఉట్కూరి రాజుకుమార్, జాగృతి గ్రామ అధ్యక్షుడు జంపాల శివకృష్ణ, అనిల్, సాయి కృష్ణ, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**భీమదేవరపల్లి మార్చి 13 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ ఏకేవిఆర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలకు తగిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సుపరింటెండెంట్ రాణి అపరంజిని తెలిపారు. ఈనెల 15 నుంచి 29 వరకు నిర్వహించనున్న ఇంటర్



పరీక్షలపై డిపార్ట్మెంటల్ ఆఫీసర్ చేరాలు, ఏసీఎస్ భూపతి శ్రీకాంత్ లతో కలిసి ఇన్విజిలేటర్లకు సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులు, సిబ్బంది మొబైల్ ఫోన్, స్మార్ట్ వాచ్, ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూడదని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ఎగ్జామినేషన్ బ్రాంచ్ ఇంచార్జి ఐలయ్య పాల్గొన్నారు.

## కవిత జన్మదిన వేడుకలు నిర్వహించిన జెడ్పీ చైర్ పర్సన్

**జగిత్యాల మార్చి 13 (ప్రజామంటలు):** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా పొలాస గ్రామంలోని పొలస్తేశ్వరా స్వామీ ఆలయంలో ప్రత్యేక పూజలు,శతాబిషేకం నిర్వహించారు. అలాగే ఆలయ ఆవరణలో కేక్ కట్ చేసి, మొక్క నాటిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ తదనంతరం జగిత్యాల మాతా శిశు







ఆసుపత్రిలో రోగులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మహేష్,ఎంపీపీ ములాసపు లక్ష్మి,పాక్స్ చైర్మన్లు మహిపాల్ రెడ్డి,సందీప్ రావు, రూరల్ మరియు అర్బన్ మండలాల సర్పంచుల ఫోరం అధ్యక్షులు చెరుకు జాన్, గంగాధర్, రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, ఆలయ ఛైర్మెన్ కొండల్ రావు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాలకు చెందిన కళాకారుడు రామ్ ప్రసాద్ శర్మ భళ్ళమూడి కి వసుంధర వికాస మండలి ఆధ్వర్యంలో హైదరాబాద్ "స్ఫూర్తి పురస్కారం". పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పత్తిపాక మోహన్, దైవజ్ఞ శర్మ, నాలేశ్వరం వెంకటేశ్వర్లు, సంస్థ అధ్యక్షులు వైద్యుల మధుకర్

# ధర్మపురి క్షేత్రంలో భక్తజన సందోహం

● అవధులు దాటిన భక్తి పారవశ్యం

రామ కిష్టయ్య సంగనభట్ల

9440595494

**ధర్మపురి మార్చి 13 (ప్రజామంటలు):** దక్షిణ కాశీగా, హరిహర క్షేత్రంగా, నవనారసింహ క్షేత్రాలలో ఉత్కృష్ట మైన రాష్ట్రంలో సుప్రసిద్ధ పుణ్య క్షేత్రంగా, గోదావరి తీరస్థ పవిత్ర తీర్థంగా పేరెన్నికగన్న ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ నర సింహ (ఉగ్ర, యోగానంద, శ్రీ వెంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమ వారం ధర్మపురి పట్టణంలో భక్తి పారవశ్యం అవధులు దాటింది. "తడి బట్ట స్నానాలయ్యో నరసయ్యా, నీ గుళ్ళో పూజలయ్యో, చంకనా బాలాలయ్యో నరసయ్యా, నెత్తిమీద ముళ్ళాలివిగోబీ గండి దాటి మేమొస్తిమో నరసయ్యా, గట్టెక్కించి మమ్ము దోలవో" అంటూ జానపద బాణీలలో రాష్ట్రేతర ప్రాంతాల నుండి ఏతెంచిన భక్తుల భగవన్నామ స్మరణలతో, గీతాలా పనలతో క్షేత్రం మారు మోగింది. ఔరంగాబాద్, చంద్రాపూర్, నాందేడ్ లాంటి సుదూర ప్రాంతాల నుండి ప్రత్యేక మరియు ఆర్టీసి బస్సులలో ప్రాచీన వంశ పారంపర్య ఆచార క్రమంలో వచ్చిన భక్తులు పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, దర్శనార్థం ఆలయాల ముందు వేచి నిలుచున్నారు. ప్రధానాలయాలలో పంచోపనిషత్ యుక్త ప్రత్యేక పూజలు, నిత్య కళ్యాణ, ప్రత్యేక పూజలు దేవస్థాన ఆస్థాన వేద పండితులు రమేశ్ శర్మ, ముత్యాల శర్మ అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, నేరెళ్ల శ్రీనివాసా చార్య, నరసింహ మూర్తి, రమణాచార్య, అశ్విన్, వంశీ, విజయ్, కిరణ్, వామన్, మోహన్, సంబంధిత ఆలయాల అర్చకులు, దేవ స్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్ పర్యవేక్షణలో నిర్వహించారు. ముఖ్యంగా కోరిన కోర్కెలు తీర్చే ప్రధాన దైవమైన శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ ఏకాంత ఉత్సవ సందర్భంగా మూల విరాట్టులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.

**దేవస్థానంలో మెక్కులు తీర్చుకున్న భక్తులు:**

బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా సోమ వారం వంశపారంపర్య ఆచార ఆచరణ నేపథ్యంలో రాష్ట్రం నలుమూలలనుండే కాక, మహారాష్ట్ర తదితర సుదూర ప్రాంతాలనుండి ఎతెంచిన భక్త జనం





దేవస్థానంలో మెక్కులు తీర్చుకున్నారు. రథోత్సవ అనంతరం నిర్వహించే స్వాముల ఏకాంతోత్సవ వేడుకలలో భాగస్వాములు కావడం సనాతన సాంప్రదాచారణ కాగా, సుదూర ప్రాంతాలనుండి ఏటా సాంప్రదాయాలను ఆచరిస్తున్న భక్తులు పిల్లా పాపలతో గోదావరి నదికి మూటా ముళ్ళే నెత్తిన పెట్టుకు వచ్చిన భక్తులు, మంగళ స్నానాలను ఆచరించి, గోదావరి మాతను అర్చించి, దాన ధర్మాదులను ఆచరించి, వివిధ ఆలయాలలో దైవ దర్శనాలు చేసుకున్నారు. ప్రధానంగా నారసింహ ప్రధానాలయంలో కోడె మెక్కులు, గండా దీపం, పట్టినామాలు, కోరమీసాలు తదితర మెక్కులు తీర్చుకుని, స్వామి సన్నిధిలో తమ కోర్కెలు తీరా లని ముడుపులు కట్టారు.

**గోదావరిలో ఘనంగా చక్ర తీర్థం:**

శ్రీయోగానంద, ఉగ్ర నారసింహ, శ్రీవేంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆది వారం బుధవారం రాత్రి గోదావరి నదిలో స్వామి వారల చక్రతీర్థం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముప్వురు స్థానిక దైవాల రథాలను ప్రధాన రహదారి గుండా నంది విగ్రహ చౌరస్తా వరకు ఊరేగింపు జరిపిన అనంతరం రాత్రి 8.30 గంటలకు మంగళ వాద్యాలు, వేద మంత్రాల మధ్య స్వాముల ఉత్సవ విగ్రహాలను గోదావరి నది పైభాగం వరకు భక్త జనం తోడురాగా తీసుకవెళ్ళి నదినీటి సమీపాన ఆసీనుల గావించారు. అవభృత స్నానాలు ఆచరించిన అనంతరం స్వాములకు షోడశో పచార పుజలు గావించారు. స్వాముల పాదాలు స్పృశించిన నదీజలాలను భక్తులపై సంప్రోక్షణగా వించారు. దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ , కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్, దేవస్థాన యాజ్ఞికులు వామనాచార్య, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ, వివిధ ఆలయాల అర్చకులు, వేద పండితులు, దేవస్థాన అభివృద్ధి కమిటీ బాధ్యులు, సిబ్బంది, భక్తులు యేడాదికో సారి మాత్రమే రథోత్సవం నాటి రాత్రి నిర్వహించే అపురూప కార్యక్రమంలో భాగస్వాములైనారు. ఆ తర్వాత సాంప్రదాయా చణ ప్రకారం మధ్వాచారి రాంకిషన్, సందీప్ ఇళ్ళలో పూజలందుకుని, రాత్రి విందు భోజనం ఆరగించి, ఊరేగింపుగా దేవస్థానానికి తిరిగి వచ్చిన అనంతరం పుష్పయాగం కార్యక్రమాన్ని నిర్వహించి, దైవాలను కీర్తించారు. సంతాన ఫలాపేక్ష గలిగిన వారికి మాల ధారణగా వించారు. ఎస్ ఐ కిరణ్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

**దేవస్థానానికి గణనీయ ఆదాయం:**

బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానానికి గణనీయ ఆదాయం చేకూరింది. ఈ నెల 3నుండి 12 వరకు 10రోజులకు గాను వివిధ టికెట్ల ద్వారా 17,45,919 రూపాయలు, ప్రసాదాల ద్వారా 25,31,731 రూపాయలు, అన్నదానం ద్వారా 6,64,839 రూపాయలు మొత్తం 49,42,489 రూపాయల ఆదాయం లభించింది. గత సంవత్సరం మొత్తం రూ 47,06,388 రూపాయ లు లభించాయి. ఈ ఏడు 2,36,101 రూపాయలు అదనపు ఆదాయం సమకూరినట్లు ఏ సీ ఈ ఓ శ్రీనివాస్ సంకటాల తెలిపారు.

## అర్హులైన పేదవారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇవ్వాలి

**నర్మెట్ట మార్చి 13 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ నర్మెట్ట మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని వెల్దండ గ్రామం సందర్శించిన ముక్కెర తిరుపతి రెడ్డి. గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను సందర్శించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అవకతవకల గురించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల అర్హుల అయిన వారి దగ్గరికి వెళ్లి వారి బాధలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... స్థానిక ఎమ్మెల్యే అర్హులని పక్కన పెట్టి భూస్వాములకు, ధనవంతులకు, బిఆర్ఎస్, నాయకులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించడం సిగ్గుచేటు అని అన్నారు. మొన్న లిక్కర్ దందా చేసిన కవితకి నోటీసులు ఇస్తే ఇది మహిళా సమాజానికి ఇచ్చినట్టే అని అన్నారు, మరి కవిత మీద ఉన్న ప్రేమ, మా మా ఆడబిడ్డలు ఇల్లు లేకుండా గుడిసెల్లో బతుకుతుంటే ఏడ పన్నావు మరి.. అని అన్నారు. మొన్న ఈడి పిలిస్తే కవిత ఢిల్లీ వెళ్తే వేళల్లో ఫ్లైట్ టికెట్లు పెట్టుకొని వెళ్లారు. కానీ మా పేద ఆడబిడ్డలు ఇబ్బంది పడుతుంటే ఏ ఒక్క నాయకుడు వారి సమస్యలను ఎందుకు పరిష్కరించట్లేదో చెప్పాలని అన్నారు. నిన్ను గెలిపించింది కేసీఆర్ కుటుంబానికి బానిస లాగా ఉండమని కాదు, మా బాగోగుల కోసం నిన్ను గెలిపించాం. ఈరెండు రోజుల్లో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులకి ఇండ్లు ఇవ్వాలి, లేని యెడల మా పేద ఆడబిడ్డల కోసం పెద్ద ఎత్తున్న ధర్నా చేస్తాం ఖబర్దార్ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ షాతెల్లి రాజు, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి హరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు



హనుమారెడ్డి, దళిత మోర్చ మండల అధ్యక్షులు గూటం విష్ణు, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు అవినాష్, బూత్ అధ్యక్షులు కిరణ్, రాజు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ సర్వ సభ్య సమావేశాల్లో పలు సమస్యల ప్రస్తావన

◆ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్

**చిగురుమామిడి మార్చి 13 (ప్రజామంటలు):** జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశములో చిగురుమామిడి జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ పలు ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. చైర్పర్సన్ శ్రీమతి కనుమల్ల విజయ గారి అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో పౌర సరఫరాలు, బిసి సంక్షేమ శాఖా మాత్యులు గంగుల కమలాకర్ గారు ముఖ్య అతిథిగా హాజరై సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వికలాంగుల సర్టిఫికెట్ల జారీలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, స్లాట్ బుకింగ్ మరియు సదరం క్యాంపుకు ఎక్కువ సమయమిచ్చి, ఎక్కువ మందికి పరీక్షలు నిర్వహించేలా సరళీకృతం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య పనులు



నిర్వహించే స్కావెంజర్ కు కనీసం 5 వేల జీతమివ్వాలని, మన ఊరు మన బడి కార్యక్రమంలో సుందరగిరి ప్రహరీ గోడ నిధులు 19 లక్షల ఈజీఎస్ రద్దు అయ్యాయని, ఆ నిధులు యధావిధిగా మంజూరు ఇస్తూ పనులు కొనసాగేలా చూడాలన్నారు. పల్లె ప్రకృతి వనాలు ఎండ తీవ్రతకు ఎండిపోయే అవకాశమున్నందున నీటి సదుపాయం కల్పించి తగిన చర్యలు చేపపట్టాలన్నారు. గ్రామాల్లో నీటి ఎద్దడిని నివారించుటకు, రోడ్లపై దుమ్ము ధూళిని తొలగిస్తూ సమగ్ర పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. పిల్లలు, యువకులు కార్డియాట్రిక్ సమస్యలతో హఠాత్తుగా చనిపోతున్నారని విచారం వెలిబుచ్చుతూ, భవిష్యత్తులో ఇలాంటి మరణాలు సంభవించకుండా విద్యార్థి దశనుండి హెల్త్ ప్రొఫైల్ తయారుచేయాలన్నారు.

## గ్రామ గ్రామాన హత్ సే హత్ జోడో యాత్ర

**తరిగొప్పుల మార్చి13 (ప్రజామంటలు):** హత్ సే హత్ జోడో యాత్ర లో గ్రామ గ్రామాన హత్ సే హత్ జోడో యాత్ర నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. హత్ సే హత్ జోడో యాత్ర లో బాగంగా బొంతగట్టునాగారం, బొత్తలపర్రే, జాల్బాయ్ తండ, కొత్త తండా, మాన్సింగ్ తండా, అంకుశాపూర్, సోలిపురం, పోతారం గ్రామంలోపర్యటించారు. ప్రజలను కలుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 1000 కోట్లతో దేవాదుల ద్వారా ఈ నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా చేశాను. జలాశయాలు నిర్మిస్తే కనీసం నీళ్లు విడుదల చేయకుండా పంటపొలాలకు ఎండ బెడుతున్నారని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం కనీసం పటించుకోవడం లేదన్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులే తప్ప కొత్తగా ఏమి కనిపించడం లేదని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు తప్ప డబుల్ బెడ్ రూం ఇళ్ళ జడే లేదని, కొత్త పింఛన్లు మంజూరు చేయలేదని, ఉద్యోగా నియామకాలు లేక నిరుద్యోగులు పెరిగిపోతున్నారన్నారు. నిజాయితీగా పనిచేసిన ఎక్కడ కూడా అవినీతి చేయలేదని స్థానికుడికే పట్టం కట్టాలని భూములు కబ్జా చేసిన ఎమ్మెల్యే ని



ఈసారి గద్దదించాలని హనుమంతపూర్ లో 70 ఎకరాల భూమిని లంబాడీ గిరిజనుల నుండి అక్రమంగా లాక్కున్నాడని, స్థానికేతరుడుని సాగనంపాలని స్థానికుడిగా అవకాశం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వగలబోయిన యాదగిరి, ముడికే కుమార్, పింగిలి ఇంద్రారెడ్డి, అర్జుల పోశి రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

డిస్ట్రిక్ట్ ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీస్ ఏర్పాటు చేసి ఎస్.టి. హాస్టల్ విద్యార్థుల సమస్యలు తీర్చాలని, ఇంటర్ విద్యార్థులకి ఫీజులు కడితేనే హల్ టికెట్స్ ఇస్తామని మానసిక క్షోభకి గురిచేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకొని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని జనగామ కలెక్టర్ కు ఎన్ఎస్‌యూఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ వినతిపత్రం అందజేశారు.



## ల్యాబ్ టెక్నీషియన్ డే

### ల్యాబ్ టెక్నీషియన్ లను సన్మానం


**రాయికల్ మార్చి 13 (ప్రజామంటలు):** ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ లను



డాక్టర్ సతీష్ శాలువతో ఘనంగా సన్మానించారు. డాక్టర్ మాట్లాడుతూ వైద్య వృత్తిలో ల్యాబ్ టెక్నీషియన్ పాత్ర ఎంతో కీలకమని కరోనా సమయంలో వారు చేసిన సేవలు ఎనలేనివని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్ డాక్టర్ నరేంద్ర ఫార్మసిస్ట్ జంషీద్ ఖలీల్ ల్యాబ్ టెక్నీషియన్లు నవ కుమార్, రంజిత్, భూమయ్య, సంతోష్, డాటా ఆపరేటర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## తొలిమెట్టు కార్యక్రమం, పాఠశాలల సందర్శన

**రాయికల్ మార్చి13( ప్రజామంటలు):** నేటి బాలలే రేపటి పౌరులు అని దేశ భవిష్యత్తు తరగతి గదిలోనేరూపుదిద్దుకుంటుందని ఎఫ్ ఎల్ ఎన్ మండల నోడల్ అధికారి సింగ్ సత్తయ్య అన్నారు. రాయికల్ మండలంలోని ఎంపీపీఎస్ చెర్ల కొండాపూర్ మరియు ఎంపీపీ ఎస్ మైతాపూర్, ఎంపీపీ ఎస్ రాయికల్ వడ్డెర కాలనీ పాఠశాలను



సందర్శించి తొలిమెట్టు కార్యక్రమం అమలులో భాగంగా ఉపాధ్యాయుల బోధనను, విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి గా మాట్లాడుతూ.... నేటి బాలలే రేపటి పౌరులు అని దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుంది కావున విద్యార్థులు వారి తరగతికి సంబంధించిన సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. మరియు ఉపాధ్యాయుల బోధన తీరు వల్ల విద్యార్థులలో వివిధ సామర్థ్యాలు మెరుగుదల కనబడుతుంది అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి. నరేష్, జీ. రమేష్ నరసయ్య ఉపాధ్యాయులు డి. జితేందర్, కే. శ్రీకాంత్, సిహెచ్. రాజేందర్, జయదేవ వర్మ, సుమలత పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో 'కవిత పుట్టినరోజు వేడుకలు'

**జగిత్యాల మార్చి 13 (ప్రజామంటలు):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటిన భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క జన్మదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కేక్ కట్ చేసి,శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డా.



సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్, లైబ్రరీ చైర్మన్ డా చంద్ర శేఖర్ గౌడ్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లు గోలి శ్రీనివాస్, మోర హనుమాండ్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, ఎంపీపీ లు, జెడ్పీటీసీ లు, కౌన్సిలర్లు, సర్పంచులు, పాక్స్ ఛైర్మెన్ లు, ఎంపీటీసీ లు, కో ఆప్షన్ సభ్యులు, రైతు బందు సమితి సభ్యులు,పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో సమస్యలపై మళ్లీ అదేదారి!

పార్లమెంట్ ఉభయ సభల్లో మళ్లీ గందరగోళ వాతావరణం నెలకొంది. రెండోవిడత సోమవారం ప్రారంభం కాగానే తెలివిగా ప్రభుత్వం తనకు అనవసరమైన విషయంతో ముందుకు వచ్చింది. విదేశాల్లో రాహుల్ గాంధీ భారత ప్రతిష్టను మంటగలిపారని..క్షమాపణలు చెప్పాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తూ రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ డిమాండ్ చేశారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతోందంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ గతవారం లండన్‌లో చేసిన వ్యాఖ్యలు పార్లమెంటు ఉభయసభల్లోనూ దుమారం రేపాయి. రాహుల్ క్షమాపణ చెప్పాలంటూ ఇటు లోక్‌సభలోనూ, అటు రాజ్యసభలోనూ అధికారబిజెపి సభ్యులు సభ్యులు డిమాండ్ చేశారు. విపక్ష కాంగ్రెస్ పార్టీ సభ్యులు వ్యతిరేకించడంతో ఉభయ సభల్లోనూ గందరగోళ వాతావరణం నెలకొని సభా కార్యక్రమాలు వాయిదా పడ్డాయి. తొలిరోజు వాయిదా పడ్డాయంటే ఇక వాయిదా పడుతూనే ఉంటాయి. ఎందుకంటే సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం సిద్దంగా లేదు. సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభంకాగానే కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో రాహుల్ ప్రస్తావన చేశారు. లోక్‌సభ సభ్యుడైన రాహుల్ గాంధీ లండన్‌లో ఇండియాను అవమానించారు. సభాసభ్యులందరూ అతని ప్రకటనను ఖండించాలని, సభకు ఆయన క్షమాపణ చెప్పాలని అన్నారు. దేశ అంతర్గత వ్యవహారాలపై విదేశీ జోక్యాన్ని రాహుల్ కోరారని ఆరోపించారు. దీనిని సభ్యులంతా ఖండిం చాలని అన్నారు. రాజ్‌నాథ్‌కు బీజేపీ మిత్రపక్ష నేతలు మద్దతు పలుకగా, కాంగ్రెస్ సభ్యులు వ్యతిరేకిం చారు. మోదీ విదేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై గతంలో విమర్శలు గుప్పించారని ఆందోళన వ్యక్తం చేపట్టారు. రాజ్యసభలోనూ ఇదే అంశంపై గందరగోళం చోటుచేసుకుంది. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ఈ అంశాన్ని సభలో లేవనెత్తుతూ, భారత ప్రజాస్వామ్యంపై చేసిన వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎమర్జెన్సీ విధించిన సమయంలో ప్రజాసామ్యం ఏమైంది? చట్టాల ప్రతులను చించేసినప్పుడు ప్రజాస్వామ్యం ఏమైంది? అప్పుడు ప్రజాస్వామ్యం పోయిందే కానీ, ఇప్పుడు కాదంటూ ఆయన వ్యాఖ్యానించారు. గోయల్ వ్యాఖ్యలను రాజ్యసభలో ప్రతిపక్ష నేత ఖర్గే ఖండించారు. సభలో సభ్యుడు కాని వ్యక్తిని పిలిచి క్షమాపణ చెప్పాలని అడగడం ఏమిటని నిలదీశారు. సభలో గందరగోళం నెలకొనడంతో సభవాయిదా పడింది. నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆదానీ వ్యవహారంతో పాటు, దర్యాప్తు సంస్థల దుర్వినియోగంపైనా చర్చకు ప్రభుత్వం ముందుకు వచ్చేది. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. దేశంలో ఆర్థిక కుంభకోణాలు జరిగినప్పుడు సిబిఐ, ఎన్‌ఫోర్స్‌



మెంట్ డైరెక్టరేట్ ప్రవేశించినప్పుడల్లా ఆ కేసుల విచారణలో తీవ్ర ఆలస్యం జరుగుతోంది. ఏళ్ల తరబడి విచారణ సాగుతూనే ఉంటుంది. నిజానికి ఇప్పటివరకు ఎన్ని ఆర్థిక కుంభకోణాలకు పరిష్కారాలు లభించాయో మీరు చెప్పగలరాఅని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎం.ఆర్. షా, జస్టిస్ సి.టి. కుమార్‌లు గత వారం ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సిబిఐ, ఈడీ సంస్థల తరఫున న్యాయ వాదులు సమాధానం చెప్పలేకపోయారు. దాదాపు పదేళ్ల క్రితం ఒడిషా, పశ్చిమ బెంగాల్, త్రిపుర, అస్సాం రాష్ట్రాల్లో దాదాపు పదివేల కోట్ల మేరకు సామాన్య ప్రజలనుంచి వసూలు చేసిన శారదా చిట్ ఫండ్ కుంభకోణం ఇంతవరకూ ఒక కొలిక్కి రాలేదు. నిజానికి 2014లోనే సుప్రీంకోర్టు ఈ కుంభకోణంపై విచారణకు ఆదేశించినప్పటికీ ప్రజలకు సిబిఐ న్యాయం చేయలేకపోయింది. తాజాగా ఎమ్మెల్సీ కవిత తదితరుల చుట్టూ తిరుగుతున్న లిక్కర్ స్కామ్ కేసు కూడా వేధింపుల కేసుగా కనిపిస్తోంది. ఇలాంటి సమస్యలపై పార్లమెంట్ చర్చించాలి. ఒకవేళ దర్యాప్తులో లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకోవాలి. కానీ అలా జరగడం లేదన్నదే బాధ. అందుకు పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజు రాజ్‌నాథ్ సింగ్ చేపట్టిన క్షమాపణల ఇష్యూను చూడాలి. ఇది సభను పక్కదారి పట్టించే ప్రయత్నంగానే చూడాలి. చాలా కేసుల్లో ఈ అక్రమ డబ్బు షెల్ కంపెనీల సహాయంతో విదేశాలకు తరలిపోతోందని, ఒకసారి నిందితులు విదేశాలకు పారిపోయాక వారిని దేశానికి రప్పించేందుకు అక్కడ కోర్టుల చుట్టూ మనం తిరగాల్సి వస్తోందని కూడా ఉన్నత న్యాయస్థానం గతంలో పేర్కొంది. విజయ్ మాల్యా, నీరవ్ మోడీ తదితరుల కేసు ఇప్పటికీ తేలలేదు. వారిని రప్పించే యత్నాలు కనిపించడం లేదు. వీటిని చర్చించడం పార్లమెంట్ బాధ్యత. దర్యాప్తు సంస్థలు పలుసార్లు సుప్రీంకోర్టు మందలింపులకు కూడా గురయ్యాయి. కాని చివరకు న్యాయ మూర్తులు, సిబిఐ డైరెక్టర్లు మారడమే కాని ప్రజలకు న్యాయం జరిగే అవకాశాలు మాత్రం కానరావడం లేదు. ఆర్థిక అక్రమాలకు పాల్పడి విదేశాలకు పరారయిన 72 మంది భారతీయుల్లో ఎంత మందిని వెనక్కి రప్పించారంటే సమాధానం రాదు. ముఖ్యంగా మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత దర్యాప్తు సంస్థలు విపక్షాలపై దూకుడుగా పనిచేస్తున్నాయి. విజయ్ మాల్యా, నీరవ్ మోడీ, నీషల్ మోడీ, మెహుల్ చోక్సీ లాంటి ఎందరో వ్యాపారులు తమ కుటుంబాలతో సహా విదేశాల్లో హాయిగా ఉన్నారు. భారత ఏజెన్సీల కళ్లు కప్పి వారు విదేశాలకు పారిపోయారంటేనే మన ఏజెన్సీలు ఎంత కట్టుదిట్టంగా పనిచేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. విదేశీపర్యటనలకు, అక్కడి కోర్టుల్లో వాదించేందుకు ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నాయో కూడా చెప్పలేం. తాము అవినీతిపై తీవ్ర పోరాటం చేస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ దేశాన్ని లూటీ చేసిన వారిని విదేశాలనుంచి రప్పిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పదే పదే ప్రకటిస్తూనే ఉన్నా..ఫలితం కానరావడం లేదు. నిజానికి ఇవన్నీ చర్చించాలి. పార్లమెంట్ వేదికగా చర్చిస్తే ప్రజలకు కూడా నిజాలు తెలుసుకునే వీలు కలుగుతుంది. అలా కాకుండా పార్లమెంట్‌ను కార్యకలాపాలను కూడా పక్కదారి పట్టించి, మమ అనిపించడం మంచి పద్దతి కాదని బిజెపి గుర్తించాలి. పార్లమెంటులో ప్రస్తావించే అంశాలపై చర్చకు వెనకాడడం పలాయనవాదం తప్ప మరోటి కాదు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం


"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## గంజాయి వనంలో తులసి మొక్క

పూరి గుడిసె చుట్టూ గుమిగూడిన జనాలు

రెండు శవాల పై ఏడుస్తున్న ముక్కు పచ్చల లారని దిక్కు లేని చిన్నారులు. పొట్టకూటికోసం హైదరాబాద్ పట్టణానికి వలస పోయి భవన నిర్మాణం పనిలో ప్రమాద వశాత్తు కింద పడి దుర్మరణం చెందిన తల్లితండ్రులు .కార్మికుల యజమాని దగ్గర లో నివసించే గుడారములో శవాలను వేసి దులుపుకున్నాడు..అందరికీ కన్నీరు తెప్పించే హృదయ విదారక దృశ్యం కట్ట పోచమ్మ వీధి అంతా విషాద ఛాయలు




అలుముకున్నాయి. ఒక్క రోజు గడచిన కూడా మానవత్వం మున్న ఏ ఒక్క మనిషి కూడా శవాలను దహనం చేయడానికి ముందుకు రాకపోవడం అందరూ షాక్ గురి అయినారు.విషయం తెల్సుకున్న శరణ్య స్వచ్ఛంద సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సత్య ఆగమేఘాల పై శవాలు దహనం చేయడానికి ఏర్పాట్లు చేశారు జిల్లాపోలీస్ ఎస్పీ సహకారముతో శాస్త్ర ప్రకారం శ్రాద్ధ కర్మలు కూడా జరిపించారు. 8 సంవత్సరాల బాలిక అనాథ అయ్యింది చిన్నారిని అక్కున చేర్చుకొని కన్నీరు తుడిచి బాధ నుండి తేరుకునే వరకు తన బిడ్డ లాగా నే ఇంటి వద్దనే ఉంచుకున్నారు. చిన్నారికి మనో ధైర్యం చెప్పి అనాథ శరణాలయం లో చేర్పించి ఆమె కష్ట సుఖాలు తెల్సుకునేవాడు.అనాథ బాలిక కు శరణ్య సంస్థ వారు అండ దండలు ఉండడం అందరి ప్రశంసలు అందుకుంది.

కాలం చక్రం తిరిగింది.ఒక రోజు శరణ్య స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సత్యా దిన పత్రిక తిరుగ వేస్తున్న సమయములో ఒక వార్త కంట పడి అనందము తో తబ్బిబ్బు చేసింది."అనాథ శరణాలయంలో ఉంటు చదువుకొని శరణ్య స్వచ్ఛంద సంస్థ వారి ఆర్థిక సహకారం తో అమ్మాయి సౌజన్య I.A.S టాపర్‌గా నిలిచి తెలంగాణ రాష్ట్రమునకు వన్నె తెచ్చిందని' వెంటనే సత్యా అనాథ శరణాలయం చేరుకొన్నాడు విలేఖరులు విద్యార్థులు అంతా

గుమిగూడి సౌజన్య కి అభినందనలు తెలియ చేస్తున్నారు.సత్యను చూడగానే సౌజన్య పరిగెత్తు కుంటు వచ్చి సాష్టాంగ నమస్కారం చేసింది. ఆనంద బాష్పాలు పొంగి పోరలు తుండ గా ఆమెను ఆశీర్వదించాడు.

ఆ మరునాడు ముఖ్యమంత్రి పిలుపు మేర రవీంద్ర భారతి లో సన్మాన సభకు హాజరు అయినారు. సౌజన్య కు శాలువ కప్పి 5 లక్షలు రూపాయిల చెక్కును ప్రధాన చేశాడు ముఖ్యమంత్రి గారు. ఆయన మాట్లాడుతూ చనిపోయిన వలస కార్మికురాలు బిడ్డ కలెక్టర్ కావడం చాలా ఆనందం.

విద్యార్థులందరికీ స్ఫూర్తి. అదే విధముగా మానవీయ విలువల తో దిక్కులేని సౌజన్య ను ఆశ్రయ మిచ్చిన అనాథ శరణాలయం వారికి అభినందనలు తెలియచేశాడు. సౌజన్య తోడు నీడగా నిలచి ఆర్థిక సహాయం అందించి కలెక్టరు కావాలని ప్రోత్సహించిన శరణ్య ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సత్య గారికి ప్రశంసలు కురిపించారు.సభ హర్షధ్వానాల తో మార్మోగింది. అంతే కాకుండా ముఖ్యమంత్రి గారు మరో ముందడుగు వేసి అనాథ శరణాలయం మునకు శరణ్య స్వచ్ఛంద సంస్థ వారికి స్వంత భవనాలు కట్టించి వారికి బహుమానము ఇస్తాన ని సభా ముఖముగా తెలియ చేయడం తో వారి కళ్లలో ఆనందం వెల్లవిరిసింది. సత్య ముఖ్యమంత్రికి ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలియ చేసినాడు

ఆ తర్వాత విలేకరులు అడిగిన ప్రశ్న కు సౌజన్య సమాధాన చెబుతూ తాను × ూా ా టాపర్ గా నిలువడానికి తన లో ప్రశ్నించే తత్వం శాస్త్రీయ దృక్పథం సాధించాలనే కసి ఆరాటము మొక్కవోని ధైర్యం ఇష్ట పడి చదివే అలవాటు తనను ఈ స్థాయికి తెచ్చిందని ముఖ్యముగా అంతర్జాతీయ సాహిత్యం, శాస్త్ర వేత్తల జీవిత చరిత్రలు తన జీవితం మలుపు తిప్పిందని తెలియ చేసింది.సమాజములో ఉన్న కుళ్ళును దులిపి వేయడానికి వలస కార్మికులకు న్యాయం చేయడానికి తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నొక్కి వక్కాణించింది.తన జీవితానికి పూలబాటలు వేసిన శరణ్య స్వచ్ఛంద సంస్థ కు రుణపడి ఉంటానని మరొక్క సారి చెప్పి ఢిల్లీ కి ప్రయాణం అయింది.

– పూసాల సత్యనారాయణ
హైదరాబాద్
9000792400

## మహా మహోపాధ్యాయ వెంకటరత్నం పంతులు

### మార్చి 14...కొక్కొండ వెంకటరత్నం పంతులు జయంతి

కొక్కొండ వెంకటరత్నం పంతులు (మార్చి 14, 1842 – డిసెంబరు 14, 1915) కవి, నాటక రచయిత, పత్రికా సంపాదకులు, ఉపాధ్యాయులు, సంగీతజ్ఞులు. గ్రాంధికమే మాట్లాడేవారు. "మహామహోపాధ్యాయ" బిరుదు పొందిన ఆధునికాంధ్రులలో రెండవ వ్యక్తిగా ఘనత



వహించారు. "ఆంధ్రభాషా జాన్‌సన్" అనే గౌరవం కూడా పొందారు. ఆంధ్ర వాఙ్మయంలో నవయుగ ప్రవర్తక త్రయం (చిన్నయసూరి, వెంకట రత్నము, వీరేశలింగము) లో కొక్కొండ మధ్యమ స్థానాన్ని ఆక్రమించారు.

ఇరవై రెండు సంవత్సరాలు మద్రాసు రాజధాని కళాశాలలో, ఎనిమిది సంవత్సరాలు రాజమండ్రి కళాశాలలో తెలుగు పండితులుగా పనిచేసారు. అయన 1871 లో 'ఆంధ్రభాషా సంజీవిని'అనే పత్రికను స్థాపించి 20 సంవత్సరాలు నడిపారు. చెన్నైలో ఆంధ్రులచే నడుపడిన పత్రికలో అదే మొదటిది పత్రిక. ఆ తర్వాత 'హాస్యవర్ధని' అనే పత్రికను నడిపారు. హిందూ శ్రేయోభివర్ధనీ సభను స్థాపించి, ఆంధ్ర భాషలో వక్తృత్వం, ఉపన్యాస పద్ధతి నెలకొల్పి వాటిద్వారా ఆర్యమత ప్రచారం చేశారు.

శ్రవ్యకావ్యాలను, 5 రూపకాలను, అజామీళోపాఖ్యానం అనే యక్షగానమును రచించారు. ఆయన అనువదించిన ఐదు రూపకాలలో నరకాసుర విజయ వ్యాయోగం (1872), ధనుంజయ విజయ వ్యాయోగం (1894), ఆంధ్ర పసన్న రాఘవం (1897) కేవలం మూడు మాత్రమే ముద్రించ బడ్డాయి. 'పౌండరీకం' అనే భాణము, శ్రీమతి బాధవం అనే నాటకం ముద్రితం కాలేదు. సంస్కృత నాటకాలను అనువదించడంలో పద్యానికి పద్యం, గద్యానికి గద్యం వరుసగా వ్రాసే పద్ధతిని ఆయనే ఏర్పరచారు. ఈ పద్ధతి నేటికీ అవలంభించ బడుతోంది. నరకాసుర విజయ వ్యాయోగం రెండవ సంస్కృతాంధ్రనువాదమైనా, లభ్యమైన వాటిలో నరకాసుర విజయ వ్యాయోగమే మొదటి సంస్కృతాంధ్రానువాదంగా పేర్కొన బడుతుంది.

ఆయన 1843 మార్చి 24న నరసింగరావు పంతులు, రామాంబ దంపతులకు వినుకొండలో జన్మించారు. తండ్రి 1845లో మరణించగా, వెంకటరత్నం సంస్కృతాంధ్ర గ్రంథములు ఇంటివద్దనే చదువుతూ ఇంగ్లీషు పాఠశాలలో చదివారు. 1855లో మేనరిక వివాహం జరిగింది.15వ ఏటనే గుంటూరు కలెక్టరు కచ్చేరీలో గుమాస్తాగా ఉద్యోగంలో చేరారు.

1856లో మొదటిసారి చెన్న పట్టణం వెళ్ళారు. 1856 కంపెనీ సర్కారు సర్వే పార్టీలో ఉద్యోగానికి దరఖాస్తు చేయగా సేలంలోని సర్వే పార్టీలో ఉద్యోగం వచ్చింది. తరువాత కోయం బత్తూరు దగ్గరలోని పాల్ఘాట్ వెళ్లి అక్కడ తెలుగు పాఠశాల పెట్టారు. అందులో కన్నడం, తమిళం కూడా బోధించేవారు. కోయంబత్తూరులో నారాయణ అయ్యర్ వారి వద్ద సంగీతం నేర్చుకున్నారు. 1864లో ఉడుపి యాత్రలో తల్లి మరణించింది. 1863లో సర్వే పార్టీ మూసివేసిన తరువాత 1866లో చెన్నపట్టణం రెవెన్యూ బోర్డులో ఉద్యోగం చేశారు. 1870లో చెన్న పట్టణంలో హిందూ ప్రొప్రయటరీ స్కూలులో తెలుగు పండితులుగా చేరారు. 1870 సంవత్సరములో "హిందూ శ్రేయోభి వర్ధనీ సమాజం"ను స్థాపించి దానిలో విద్యార్థులను, ఉపాధ్యాయులను, ఉద్యోగస్తులను సమావేశ పరచి ఒకొక్కసారి ఒకొక్క విషయంపై ఉపన్యాసం చేసేవారు.

1871లో "ఆంధ్ర భాషాసంజీవని" పత్రిక స్థాపించారు. అందులో పత్రికా లక్షణాల గురించి, పత్రికా సంపాదకుల లక్షణాల గురించి పద్యాలు వ్రాసేవారు. ఆ పత్రికలో ఇంగ్లీషు పత్రికల లాగా సంపాదకీయాలు ప్రారంభించారు. 1871 నుండి 1883 వరకూ, తరువాత మళ్ళీ 1892 నుడీ 1900 వరకూ ఆ పత్రిక నడిచింది. బందరు నుండి ప్రచురించ బడే "పురుషార్థ ప్రదాయిని" పత్రిక 1872 జూలై సంకలనంలో కొక్కొండ స్థాపించిన ఆంధ్ర భాషా సంజీవని గూర్చి ప్రశంసిస్తూ ఇంగ్లీషులోను తెలుగులోనూ సమీక్షలు రాశారు. పత్రికలో ప్రచురించ బడిన ముఖ్య విషయాలను ఇంగ్లీషు ప్రభుత్వ ట్రాన్సలేటర్ లెఫ్టనెన్టు కర్నల్ లేన్ దొర ఇంగ్లీషులోకి తర్జుమా చేసి ప్రతినెలా మద్రాసు ప్రభుత్వానికి నివేదికలు పంపించే వారు. 1874 నవంబరులో ఆంధ్రభాషా సంజీవని పత్రికలో "సంజీవిని సమాచారము"నే పేరుతో దేశ పరిపాలన వ్యవహారాల గురించి 16 ప్రశ్నలు రాశారు. ఈ ప్రశ్నలు తమ పాఠకులు చదివి తమ అభిప్రాయాలను కారణాలు ఉదాహరణలు వ్రాసి పంపమని పత్రికాధిపతి కోరారు.

ఆ 16 ప్రశ్నలనూ గూడా ప్రభుత్వ ట్రాన్సలేటర్ కర్నల్ లేన్ దొర ఇంగ్లీషులోకి తర్జుమా చేసి ప్రభుత్వానికి పంపారు. ఆ 16 ప్రశ్నలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య చరిత్ర 1874 నవంబర్ మొదటి సంకలనములో 58వ చారిత్రక పతముగా ఉంది. ఆంధ్రభాషా సంజీవిని గూర్చి తిరుమల రామచంద్ర వ్యాసం 1986లో వ్యాసం రాశారు. 1874 అక్టోబరులో స్థాపించిన కందుకూరి వీరేశలింగం వివేకవర్ధని పత్రిక ఆంధ్ర భాషాసంజీవనికి పోటీ పత్రికగా ఉండేది.1871లో కందుకూరి వీరేశలింగం, కొక్కొండ వెంకటరత్నంను ప్రశంసిస్తూ వ్రాసిన లేఖ 1951, జూలై నెల భారతి ప్రచురణలో నిడదవోలు వెంకటరావు ప్రచురించారు. కానీ 1874 నుంచీ వివేకవర్ధనిలో కందుకూరి వీరేశలింగం కొక్కొండ సంజీవని పత్రికపై విమర్శలు ప్రచురించటం ప్రారంభించారు. 1875లో వెంకటరత్నం "హాస్యవర్ధని" స్థాపించారు. 1876లో కందుకూరి వీరేశలింగం "హాస్య సంజీవని" ప్రచురణ ప్రారంభించారు.

ఆవిధంగా కొక్కొండ, కందుకూరిల మధ్య వ్యంగ్య వాదోపవాదాలు కొనసాగుతూ వుండేవి. 1877లో కొక్కొటండ వెంకటరత్నం మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో తెలుగు పండితుడిగా నియమింప బడ్డారు. 1890లో ప్రెసిడెన్సీ కాలేజీలో కొక్కొండ ఆంధ్రభాషావర్ధని స్థాపించారు. బ్రిటిష్ ప్రభుత్వం కేవలం సంస్కృత పండితులకే ఇచ్చే "మహామహోపాధ్యాయ" బిరుదును 1907లో కొక్కొండ వెంకటరత్నం అందుకున్నారు. ఆ బిరుదు అందుకున్న "ప్రప్రథమ ఆంధ్ర పండితుడు" ఆయనే. రాజమండ్రిలో జరిగిన ఆంధ్ర సాహిత్య పరిషత్తు సమావేశాలలో 1912 ఏప్రిల్ 23వ తేదీన, 1913 ఏప్రిల్ 22 తేదీన జరిగిన సమావేశాలకు కొక్కొండ వెంకట రత్నం అధ్యక్షత వహించారు. ఆయన రచించిన మహాశ్వేత (1867) తెలుగులో తొలి నవలగా కొంతమంది భావిస్తున్నారు. కొక్కొండ 1915, డిసెంబర్ 14వ తేదీన మరణించారు.



–ఆర్కె సంగనభట్ల
9440595494

## యోగానంద నరసింహ ఏకాంతోత్సవం

రామ కిష్టయ్య సంగన భట్ల...

**ధర్మపురి మార్చ్ 13 (ప్రజామంటలు):** నృసింహస్వామి క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమ వారం రాత్రి చాలా సేపటి వరకు నిర్వహించిన శ్రీ లక్ష్మీ సమేత యోగానంద నరసింహుని ఏకాంతోత్సవ వేడుకలు నేత్ర పర్వంగా సాగాయి. స్వామి ఏకాంతోత్సవ సందర్భంగా, మహారాష్ట్ర లోని బిలోలికి చెందిన భక్తులు హర్గుల్ వార్ శంకర్ ప్రతి ఏటి లాగే సమర్పించిన వివిధ పుష్పాలతో ఆకర్షణీయంగా స్వాముల మూల విరాట్టులను అలంకృతుల



గావించారు. రాత్రి 9.30 గంటలకు ప్రారంభమై రాత్రి చాలా సేపటి వరకు కొనసాగిన స్వామివారి ఏకాంతోత్సవ కార్యక్రమంలో ముందుగా ప్రధానాలయంలో, స్వామి ఉత్సవ మూర్తులను అలంకరించి, గరుడ స్థంభం వద్ద నిలిపి, ప్రత్యేక ఉత్సవ పూజలొనరించారు. వేద, శాస్త్ర, పురాణ, నృత్య, సంగీత, వాద్య, మౌన అదిగా గల సప్త ఆవరణ ప్రదక్షిణ లలో బోయీలు, భక్తులు స్వామివారిని ప్రధానాలయం చుట్టూ ఏడు ప్రదక్షిణలు తిప్పగా, భక్తులు అనుసరించారు. దేవస్థానం పౌరోహితులు చక్రపాణి వామనా చార్య , ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశర్మల మార్గ నిర్దేశకత్వంలో దేవస్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్ సంకటాల, వివిధ ఆలయాల అర్చకులు నంబి శ్రీనివాసాచార్య. రమణాచార్య, నరసింహ మూర్తి, అశ్విన్, వంశీలు సంప్రదాయ కార్యక్రమాలను నిర్వహించారు. సప్త ప్రదక్షిణల అనంతరం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఆలయ ప్రాంగణానగల మంటపం లోని ఊయలలో లక్ష్మీ, కళ్యాణ యోగానంద నృసింహుని పవళింపు గావించి, అలౌకికానంద భరితులైన భక్తజన సమక్షంలో కన్నుల పండువగా వైకుంఠ నాథుని, లక్ష్మీదేవి ఏకాంత వేడుకలను సాంప్రదాయ రీతిలో నిర్వ హించారు. పవళింపు సేవ, నీరాజనం, మంత్రపుష్పం, ప్రసాద వితరణాదులను నిర్వహించారు. విశేషార్చనలు చేశారు. వేదవిదుల మహదాశీర్వచనాన్ని గావించి, ప్రసాద వితరణ చేశారు.

### ఘనంగా వేంకటేశ్వర పుష్పయాగం

బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమ వారం రాత్రి శ్రీవేంకటేశ్వర స్వామి పుష్ప యాగాన్ని నిర్వహించారు. లోక కళ్యాణార్థం ఉత్సవ పరిసమాప్తి సందర్భంగా కలియుగ వేలుపైన వెంకన్న ప్రీతికై దేవస్థాన యాజ్ఞికులు వామనా చార్య , వేదపండితులు బొజ్జా రమేశశర్మ, ఆచార్యత్వంలో ఆలయ ఉప ప్రధానార్చకులు నేరేళ్ళ శ్రీనివాసా చార్య, మోహనా చార్య, భక్తి శ్రద్ధాసక్తులతో వాసుదేవ ద్వాదశాక్షరీ గోపాల పూజ యుక్త (నాగవెల్లి) పుష్ప యాగం కార్యక్రమాన్ని నిర్వహించారు. వేంకటేశ్వర



మందిరంలోని మంటపంలో, పంచవర్ణాలతో చక్రాబ్జమును చిత్రించి, పుష్పాలం కృత శోభాయమాన పీఠమందు వేంకటనాథుని వేంచేపు చేసి, నలువైపులా ద్వార కుంభాలనుంచి రుక్, యజుర్, సామాధర్వణ వేదాలతో, శాస్త్ర సంగీతాది కళలతో స్వామిని సేవించారు. ఈఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## గుట్కా దందాతో అక్రమ సంపాదన

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఈ గుట్క వ్యాపారాన్ని కొందరు రాజకీయ నేతల అండతో గుట్టుగా సాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.



గతంలో గుట్కా వ్యాపారాన్ని నేతల అండదండలతో జరిగేదని, అయితే పోలీసు శాఖ సీరియస్‌గా ఉండడం వల్ల గుట్కా వ్యాపారంపై దాడులు చేసింది. ఈ దాడుల్లో లక్షల రూపాయల గుట్కాను స్వాధీనం చేసుకుని పలువురిపై కేసులు నమోదు చేశారు. జిల్లాలో గుట్కాను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకుని గుట్కా వ్యాపారంపై నిఘాపెట్టి ఖచ్చితమైన సమాచారంతో దాడులు చేపట్టింది. అయితే మహారాష్ట్ర నుంచి తీసుకుని వచ్చి ఇక్కడ అమ్మకాలు సాగిస్తున్నారు. ఎప్పటికప్పుడు గుట్కాను పోలీసులు స్వాధీనం చేసుకుని దానిని రవాణ చేస్తున్న వారిని అదుపులోకి చేసుకుని వారిపై కేసులు నమోదు చేస్తున్నా, వ్యాపారాలు ఆగడం లేదు. దీంతో గతంలో ఈ వ్యాపారం చేసిన వారు మానివేయడం తో దీనిని తిరిగి మరి కొందరు వ్యక్తులు కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఇతర రాష్ట్రాల్లో తయారవుతున్న వివిధ రకాల గుట్కాను అక్రమ మార్గాన రవాణ చేస్తున్నారని సమాచారం. పోలీసుల కళ్లుకప్పి కొందరు అక్రమార్కులు ఈ వ్యాపారాలను సాగిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. రహస్య ప్రదేశాల్లో నిలువ చేసి చిల్లర వర్తకులకు పంపిణీ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై నిఘా పెట్టిన టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఇ టీవల భారీ ఎ త్తున గుట్కా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. కొంతకాలంగా కొందరు వ్యక్తులను ముందు పెట్టి ఓ నేత వెనుక ఉండి చక్రం తిప్పుతూ ఈ వ్యాపారం జరిపిస్తున్నట్లు సమాచారం. ఈ వ్యాపారం చేస్తున్న వారిపై ఫిర్యాదు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో ఈ వ్యాపారం జోరుగా సాగుతున్నట్లు సమాచారం. అయితే గుట్కాను రవాణ చేసిన సమయంలో పట్టుపడ్డ వారు మాత్రం అసలు సూత్రధారుల పేర్లను బయట పెట్టడడం లేదని తెలుస్తోంది.

# సమ్మర్‌లో హీట్ పెంచనున్న ఎండలు

### పంటచేలకు నీరు అందక ఆందోళన

### అనధికార కోతలపై అన్నదాతల మండిపాటు

**హైదరాబాద్,మార్చి13(ప్రజామంటలు):** ఈ యేడు వేసవి ఎండలు విపరీతంగానే ఉంటాయని అంటున్నారు. వేసవి ఎండ, ఉక్కపోతతో జనం అల్లాడడం ఖాయమని తాజా ఎండలు చెబుతున్నాయి. ఏటా రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగం భారీగా ఉంటుంది. అన్ని వర్గాల ప్రజలు వేసవి ఉపశమనం కోసం అనేక రకాల గృహోపకరాలను వినియోగిస్తుంటారు. ఈ నేపథ్యంలో విద్యుత్ చార్జీల భారీగానే ఉండనుంది. తాజా అంచనాల ప్రకారం కనీసం 10శాతం ఛార్జీలు ఒక్కో ఇంటిపై పడనున్నాయి. దారిద్య్ర రేఖకు దిగువనున్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.125లకే విద్యుత్ కనెక్షన్ ఇస్తోంది. వ్యవసాయ రంగానికి 24గంటలు ఉచితంగా విద్యుత్‌ను అందజేస్తున్నారు. దళితులు, గిరిజనులకు 101 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేస్తున్నారు. ఈ వర్గాలకు విద్యుత్ ఛార్జీల పెంపు వర్తించే అవకాశం లేవని ప్రభుత్వం ప్రకటించింది. ద్యుత్ ఛార్జీల భారం అన్నివర్గాల ప్రజలపై పడే అవకాశముంది. ప్రస్తుతం సగటున ప్రతి ఇంటికి రూ.300ల నుంచి రూ.3వేల వరకు విద్యుత్ ఛార్జీలు చెల్లిస్తున్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటలపాటు ఉచిత విద్యుత్‌ను అందించడంతో విద్యుత్ శాఖపై భారం పడుతోంది. అయితే డిమాండ్ పెరగడంతో అనేక చోట్ల నీరు అందక పంటలు ఎండుతున్నారు. చిన్నపాటి మరమత్తులకే గంటల తరబడి విద్యుత్ సరఫరాను నిలిపివేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెప్పుకొస్తున్నప్పటికీ జిల్లాల్లో మాత్రం విద్యుత్‌శాఖ అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనే వాదన అన్నదాతల నుంచి వినిపిస్తుంది. విద్యుత్ కోతలను విధిస్తుండ దంతో పంటలు ఎండు ముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయరంగానికే కాకుండా గృహ అవసరాలకు సైతం నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు,గొప్పలు చెప్పుకుం టున్నప్పటికీ జిల్లా విద్యుత్‌శాఖ మాత్రం ఆ స్థాయి విద్యుత్‌ను సరఫరా చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. జిల్లాలో విచ్చలవిడి గా అప్రకటిత కరెంట్ కోతలను



సంబంధిత శాఖధికారులు విధిస్తూ అన్ని వర్గాల ప్రజల ను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వ్యవ సాయరంగానికి సైతం విద్యుత్ కోతలు తప్ప దం లేదని రైతులు మండిపడుతున్నారు. వి ద్యుత్‌శాఖలో అధికారులు, సిబ్బంది మధ్య స మన్వయలోపం, మరమతుల్లో టెక్నికల్ అవ గాహన లేకపోవడమే కారణమని ఆ శాఖలో ని కొందరు చెప్పుకురావడం గమనార్హం. ఏ కంగా అధికారుల, ప్రజాప్రతినిధుల సమీక్షా సమావేశంల్లోనూ విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు వస్తున్న సంబంధిత శాఖధికా రుల్లో మాత్రం చలనం లేదంటు మంత్రులు, ఎమ్మెల్యేలు మండిపడుతున్నప్పటికీ ఆ శాఖ అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదు. జిల్లాలో రోజువారీగా విద్యుత్ వినియోగం ప్రస్తుతం గరిష్టంగా 5న్నర మిలియన్ల యూనిట్లుగా ఉంది. డిమాండ్ ఎక్కువగా ఉండడంతో విద్యుత్ వినియోగం పెరుగు తుందని, విద్యుత్ వినియోగం పెరగడంతో సబ్‌స్టేషన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ అధికం గా పడటంతో మరమతులు అవుతున్నాయి. ఇదే కారణంగా భావిస్తూ విద్యుత్‌శాఖ అ ధికారులు మరమతుల పేరిట సంబంధిత ఏరియానే కాకుండా ఆ ప్రాంతం మొత్తం ఇ ష్టానుసరంగా విద్యుత్ సరఫరాను నిలిపివే యడం ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. వేసవి, వర్షకాలం వచ్చాయంటే చాలు విద్యుత్‌శాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవరిస్తూ ఇష్టారాజ్యంగా విధిస్తున్నారని ప్ర జల నుంచి విమర్శలు వస్తున్నాయి. కామారెడ్డి పట్టణంలో వారం రోజుల నుంచి విద్యు త్ శాఖ అధికారులు సమయం, సందర్భం లేకుండా పవర్‌ను కట్ చేయడంపై పట్టణ వాసులు ఇబ్బందులు పడుతుండటంతో తీవ్రంగా మండిపడు తున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారు. రాత్రి సమయంలోను ఇష్టానుసరంగా పవర్ కట్ చేయడం ఏమిటని పట్టణవాసులు పశ్నిస్తున్నారు. పట్టణ ప్రగతిలో భాగంగా మరమత్తులు చేపడుతున్నామని శాఖ అధికారులు, సిబ్బంది చెప్పుకొస్తున్నారు. గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపో తుండడంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారు. ఓ వైపు ఎండలు ముదరడంతో ఉక్కపోతలతో పగలంతా విద్యుత్ లేక ప్రజలు సతమతమవుతుండగా రాత్రి సమయంలోనూ వేళాపాల లేకుండా కోతలు విధించడంతో దోమలతో నిద్రలేకఇ బ్బందులు పడుతున్నట్లు పట్టణ ప్రజలు ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాల్లో ఎక్కడైనా మరమతులు చేయాలన్నా, విద్యుత్ కొత్తలైన్ వేయాలన్నా, టాన్స్ ఫార్మర్లు బిగించాలన్నా ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను నిలిపివేసే ముందురోజు ప్రకటనలు చేయాల్సి ఉంటుంది. కానీ జిల్లా విద్యుత్‌శాఖ అధికారులు మాత్రం ఎలాంటి ముందస్తు ప్రకటనలు చేయ కుండానే ఇష్టానుసారంగా విద్యుత్ కోతలను విధిస్తుండడంపై అన్ని వర్గాల ప్రజలు మండిపడుతున్నారు.

# కొండగట్టులో ఏటా తాగునీటి ఎద్దడి

### వేసవిలో మరింత తీవ్రంగా సమస్య

### శాశ్వత సమస్య సరిష్కారం కోసం ఎదురుచూపు

**జగిత్యాల,మార్చి13(ప్రజామంటలు):** వేసవి వస్తుందంటే ప్రముఖ పుణ్యక్షేత్రం కొండపైన తాగునీటి సమస్య తీవ్రంగా ఉంటోంది. ఏటా సమస్యల ఉన్నా శాశ్వత పరిష్కారం దక్కడం లేదు. ఇటీవల సిఎం కెసిఆర్ సందర్శించి నిధుల ప్రకటన చేశారు. యేటా హనుమాన్ జయంత్యుత్సవాలకు ట్యాంకర్ల ద్వారా నీరు తెప్పించాల్సిన పరిస్థితి ఉంది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కోనేరులో స్నానాలు చేద్దామంటే మురికి నీరు ఉండటంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రెండవ కోనేరును నిర్మించినా నీరు లేకపోవడంతో నిరుపయోగంగా ఉంది. శాశ్వత పరిష్కారం కోసం సంతల లొద్ది నుంచి నీటిని కొండపైకి తరలించాలని ప్రతిపాదనలు ఉన్నా నిధుల లేమితో వెనుకడుగు వేస్తున్నారు. ఎండాకాలంలోనైతే భక్తులు కొండపై కాలు పెట్టడానికి కూడా వీలు లేకుండాపోతుంది. ఆలయం చుట్టూ షెడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. మూత్రశాలలు, స్నానాల గదులు లేకపోవడంతో ఆరుబయటే మల విసర్జనతో పాటు స్నానాలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఎండాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రం అవుతోంది. కొండగట్టు అంజన్న దేవాలయంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఇక్కడికి వస్తున్న భక్తులు ఆరోపిస్తున్నారు. యేటా భక్తులు పెరుగుతున్నా సౌకర్యాలు మెరుగుపడటం లేదు. యేటా లక్షలాది మంది భక్తులతో కిటకిటలాడే ఆలయం వద్ద భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు లేకపోవడంతో పాటు బస చేసేందుకు కనీస సౌకర్యాలు లేవు. దీక్షాపరులు నానా అగచాట్లు పడుతుంటారు. భక్తుల సౌకర్యార్థం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఆలయ అధికారులు రూ.15 కోట్లతో ప్రభుత్వానికి



ప్రతిపాదనలు పంపినా బుట్ట దాఖలయ్యాయి. కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధానంలో రూ.100 కోట్లతో మాస్టర్ ప్లాన్ కాగితాలకే పరిమితమైంది. కొండపై వెలసిన ఆంజనేయ స్వామి దేవస్థానానికి దాదాపు 500 ఏళ్ల చరిత్ర ఉంది. నలుమూలల నుంచి భక్తులు వస్తుంటారు. యేటా ఇక్కడ చైత్ర పౌర్ణమి రోజున చిన్న హనుమాన్ జయంతి, పూర్వాభాద్ర నక్షత, వైశాఖ బహుళ దశమి రోజున పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహిస్తుంటారు. ఈ రెండు జయంతిలకు కొండగట్టుకు దాదాపు 6 లక్షల మంది దీక్షాపరులు వచ్చి స్వామివారిని దర్శించుకుని మాల విరమణ చేస్తారు. చిన్న హనుమాన్ జయంతి ఐదు రోజుల పాటు జరుగుతుండగా, 3.50 లక్షల మంది దీక్షాపరులు కొండపైకి వస్తుంటారు. పెద్ద హనుమాన్ జయంతి మూడు రోజుల పాటు జరుగుతుండగా, 2.50 లక్షల మందికి పైగానే భక్తులు వస్తుంటారు. దీనికి తోడు ప్రతి మంగళవారం, శనివారం భక్తుల రద్దీ ఎక్కువగానే ఉంటుంది. శ్రావణ మాసంలో భక్తుల తాకిడి చెప్పనలవి కాదు. ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని నాయకులు పేర్కొని ఆరేళ్లు అవుతున్నా ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. యేటా ఈ ఆలయానికి రూ.20 కోట్ల మేరకు ఆదాయం వస్తుందని అంచనా. ఆదాయం కూడా భారీగానే వస్తున్నా సర్కారు మాత్రం అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయడం లేదు. రూ.100 కోట్లతో కొండపైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు గతంలో ప్రతిపాదనలు కూడా తయారు చేశారు. కొండపైన ప్రధాన సమస్య వసతి గృహాలు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు రాత్రి పూట బస చేసేందుకు ఎలాంటి సౌకర్యాలు లేవు. కొండగట్టుపైకి మరో ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులు ప్రతిపాదనలు కూడా తయారు చేశారు. అధికారులు, నాయకులు హడావిడి చేసి ఆరేడు మాసాలవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదు. దీంతో కొండగట్టు అంటేనే భక్తులు భయపడాల్సిన పరిస్థితి వస్తుంది.

## 70 లక్షల మందికి కంటి వెలుగు పరీక్షలు

### మహిళల నుండి ఎక్కువ ఆదరణ వస్తోంది

### గజ్వేల్ కేంద్రాన్ని సందర్శించిన మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట,మార్చి13(ప్రజామంటలు):** కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్రంలో విజయవంతంగా కొనసాగుతున్నదని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీశ్ రావు తెలిపారు. 70 లక్షల మందికి కంటి వెలుగు పరీక్షలు ఇప్పటివరకు పూర్తి చేయడం జరిగింది. 32 లక్షల మంది పురుషులు కాగా, 38 లక్షల మంది మహిళలు కంటి పరీక్షలు చేయించుకున్నారని స్పష్టం చేశారు. మహిళల నుండి ఎక్కువ ఆదరణ వస్తున్నదన్నారు. గజ్వేల్ పట్టణంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని మంత్రి హరీశ్ రావు ఆకస్మికంగా సందర్శించారు. శిబిరానికి వచ్చిన మహిళలతో మాట్లాడి, అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. సేవలు బాగున్నాయని చెప్పడంతో మంత్రి హరీశ్ రావు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 12 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్ పంపిణీ చేయగా, ఎనిమిది లక్షల మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ పంపిణీ అవసరం అని గుర్తించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. కంటి వెలుగు ద్వారా 20 లక్షల మందికి కంటి సమస్యలు తొలగిపోయాయి. 4565 గ్రామ పంచాయతీల్లో, 1616 మునిస్పల్ వార్డుల్లో కంటి వెలుగు క్యాంపులు నిర్వహణ పూర్తి అయ్యింది. వంద రోజుల్లో అందరికీ పరీక్షలు చేసే లక్ష్యంతో పని చేస్తున్నాం. బాగా కృషి చేస్తున్న వైద్యారోగ్య, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల సిబ్బందికి హరీశ్‌రావు అభినందనలు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో అందరి కంటి సమస్యలకు పరిష్కారం చూపాలి. కంటి వెలుగు సద్వినియోగం చేసుకునేలా ప్రయత్నం చేయాలని మంత్రి సూచించారు.

## నాంపల్లి హౌజ్‌హౌజ్‌లో అగ్నిప్రమాదం

**హైదరాబాద్,మార్చి13(ప్రజామంటలు):** నాంపల్లిలోని హజ్ హౌస్ లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఉర్దూ అకాడమీ కార్యాలయంలో ఒక్కసారిగా దట్టమైన పొగలు వ్యాపించాయి. సిబ్బంది కార్యాలయానికి తాళాలు వేసి వెళ్లిపోవడంతో ప్రాణాపాయం తప్పింది. విలువైన డాక్యుమెంట్లు కాలిపోయినట్లు తెలుస్తోంది.హజ్ హౌస్ సెక్యూరిటీ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి వచ్చిన ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పుతున్నారు. మంటలు ఎగసి పడటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రహరీగోడ నిర్మాణ పైసలు చెల్లించలేదు

### బదిలీ అయిన కలెక్టర్‌పై ప్రస్తుత కలెక్టర్‌కు ఫిర్యాదు

**జగిత్యాల,మార్చి13(ప్రజామంటలు):** గ్రామంలో పాఠశల ప్రహరీగోడ నిర్మాణం చేసినా బిల్లులు చెల్లించలేదని బదిలీపై వెళ్లిన కలెక్టర్‌పై ప్రస్తుత కలెక్టర్‌కు ఓ వ్యక్తి ఫిర్యాదు చేశాడు. కొడిమ్యాల మండలం దమ్మయ్యపేట గ్రామ సర్పంచ్ తునికి నర్సయ్య .. గతంలో జగిత్యాల జిల్లా కలెక్టర్‌గా పని చేసిన, ప్రస్తుతం మహబూబ్ నగర్ కలెక్టర్‌గా పనిచేస్తున్న గుగులోతు రవి పై ప్రస్తుత కలెక్టర్ యాస్మిన్ భాషకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. గతంలో జిల్లా కలెక్టర్ గా పని చేసిన గుగులోత్ రవి 'మన ఊరు మనబడి' కార్యక్రమంలో భాగంగా దమ్మయపేట గ్రామంలోని వడ్డరకాలనీలో ఉన్న ప్రైమరీ స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని తనకు సూచించారని ఫిర్యాదులో వివరించారు. 150 మీటర్ల పొడవు ఉన్న గోడ నిర్మాణాన్ని పూర్తి చేసిన వెంటనే డబ్బులు అందజేస్తామని కలెక్టర్ తనకు తెలిపాడని వివరించాడు. కానీ, పనులు పూర్తి చేసి మూడు నెలలు గడుస్తున్నా.. ఇప్పటి వరకు బిల్లులు రాలేదని, దయచేసి బిల్లులు మంజూరు చేయాలని ఫిర్యాదులో కోరాడు. గ్రామంలో అప్పులు చేసి గోడ నిర్మించామని, సరైన సమయంలో బిల్లులు రాకపోవడంతో తాము తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

## మాజీమంత్రి విజయరామారావు కన్నుమూత

### సంతాపం తెలిపిన సిఎం కెసిఆర్ తదితరులు

**హైదరాబాద్,మార్చి13(ప్రజామంటలు):** మాజీ సీబీఐ డైరెక్టర్, మాజీ మంత్రి కె విజయరామారావు మంగళవారం సాయంత్రం కన్నుమూశారు. సిబిఐ డైరెక్టర్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో



మంత్రిగా పలు బాధ్యతలను ఆయన నిర్వహించారు. పివి ప్రధానిగా ఉన్న సమయంలో ఆయనను సిబై డైరెక్టర్‌గా నియమించారు. వరంగల్ జిల్లా ఏటూరు నాగారంలో జన్మించిన విజయరామారావు.. ఉన్నత పాఠశాల విద్యాభ్యాసం నెల్లూరు జిల్లా వెంకటగిరిలో జరిగింది. అటుపై ఉన్నత విద్యా కోర్సుల కోసం మద్రాస్‌కు వెళ్లి.. మద్రాస్ యూనివర్సిటీలో బీఏ ఆనర్స్ పూర్తి చేశారు. డిగ్రీ పూర్తి కాగానే 1958లో కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కాలేజీలో లెక్చరర్‌గా చేరారు. 1959 అక్టోబర్‌లో ఐపీఎస్ ట్రైనీగా శిక్షణ పూర్తి చేసుకుని చిత్తూరు ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. 1984లో నాటి అధికార తెలుగుదేశం పార్టీలో సంక్షోభం నాటికి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా పని చేశారు. తర్వాత సీబీఐ డైరెక్టర్‌గా పని చేశారు. సీబీఐ డైరెక్టర్‌గా ఉన్నప్పుడు హవాలా కుంభకోణం, బాబ్రీమసీదు విధ్వంసం, ఇస్రో గూఢచర్యం కేసు, ముంబై బాంబు పేలుళ్ల తదితర కేసులు దర్యాప్తు చేశారు. అధికార వికేంద్రీకరణను ఎక్కువగా నమ్మిన వ్యక్తి. టీడీపీ అధినేత చంద్రబాబు స్ఫూర్తితో 1999 ఎన్నికల నాటికి టీడీపీలో చేరారు. ఆ ఎన్నికల్లో అప్పటి సీఎల్పీ నేత పీ జనార్ధన రెడ్డిపై ఖైరతాబాద్ స్థానం నుంచి గెలుపొందారు. అలా ఎమ్మెల్యేగా గెలుపొందిన మొదటిసారే రాష్ట్ర క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. కానీ, 2004 ఎన్నికల్లో పీ జనార్ధన రెడ్డి, 2009 ఎన్నికల్లో దానం నాగేందర్ చేతిలో ఓటమి పాలయ్యారు. 2014లో తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత టీఆర్ఎస్‌లో చేరారు. ఆయన మృతికి సిఎం కెసిఆర్ , సహా పలువురు నాయకులు సంతాపం ప్రకటించారు.

## ఆర్ఆర్ఆర్‌తో తెలుగు చలనచిత్ర ఖ్యాతి విశ్వవ్యాప్తం

### రాజమౌళి టీమ్‌ను సన్మానిస్తాం: తలసాని ప్రకటన

**హైదరాబాద్,మార్చి13(ప్రజామంటలు):** తెలుగు చలనచిత్ర ఖ్యాతిని ఆర్ఆర్ఆర్ చిత్రం విశ్వవ్యాప్తం చేసిందని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఆర్ఆర్ఆర్ బృందానికి సన్మానం చేయాలని నిర్ణయించామని తెలిపారు. సోమవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌మీడియా సమావేశంలో చైర్మన్ అనిల్ కూర్మాచలంతో కలిసి మాట్లాడారు. ఆర్ఆర్ఆర్ చిత్రానికి ఆస్కార్ అవార్డ్ లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి తలసాని, అనిల్, కిశోర్ బాబు కలిసి జర్నలిస్టులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. ఆస్కార్ అవార్డును అందుకున్న ఏకైక తెలుగు చలనచిత్రంగా ఆర్ఆర్ఆర్ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు రావడం పట్ల తెలుగు రాష్ట్రాలు, దేశం గర్వపడుతుందని చెప్పారు. ఆస్కార్ అవార్డును అందుకున్న గొప్ప చిత్రం ఆర్ఆర్ఆర్ ఈ చిత్రాన్ని నిర్మించిన డైరెక్టర్ రాజమౌళి, మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి, లిరిక్ రైటర్ చంద్రబోస్, గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ, కొరియో గ్రాఫర్ ప్రేమ్ రక్షిత్, చిత్రంలో పనిచేసిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరపున అభినందనలు తెలిపారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మొదటి నుండి కూడా దక్షణాది రాష్ట్రాలు అంటే చిన్నచూపు అని మంత్రి విమర్శించారు. ఆస్కార్ అవార్డుల కోసం ఎంట్రీ పంపండి అంటే బీజేపీ కేంద్ర ప్రభుత్వం గుజరాత్ రాష్ట్రానికి చెందిన సినిమా చెలో షో ను ఆస్కార్ ఎంట్రీకి పంపించారని ఆరోపించారు. కానీ వారికి గుణపాఠం చెప్పినట్లుగా



ఆర్ఆర్ఆర్ చిత్రం ఆస్కార్‌కు ఎంపికైనదన్నారు. చిత్ర దర్శకులు రాజమౌళి కృషితోనే ఆస్కార్ అవార్డ్ దక్కిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం చేపట్టిన చర్యలతో సినిమా రంగానికి తెలంగాణా కేరాఫ్ అడ్రస్‌గా మారిందని చెప్పారు. చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటూ పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వివరించారు.

## కుక్కలదాడిలో మరో బాలుడు మృతి

### ఖమ్మం జిల్లా పుటనీతండాలో ఘటన

**ఖమ్మం,మార్చి13(ప్రజామంటలు):** రాష్ట్రంలో కుక్కల దాడిలో మరో బాలుడు బలయ్యాడు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల పరిధిలోని పుటనీతండాలో భరత్ అనే ఐదేళ్ల బాలుడు కుక్కల దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. ఆదివారంసాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటున్న భరత్ పై కుక్కలు దాడి చేశాయి. తీవ్ర గాయాలైన బాలుడిని హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే ప్రాణాలు వదిలాడు. అక్కడి నుంచి స్వగ్రామానికి తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు కుటుంబ సభ్యులు. బాలుడి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. కుక్కల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితమే హైదరాబాద్ లోని అంబర్ పేటలో ఆరేళ్ల బాలుడు కుక్కల దాడిలో చనిపోయిన సంగతి తెలిసిందే.. అపుడు ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేగింది. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే బాలుడు చనిపోయాడనే ఆరోపణలు వెల్లువెత్తాయి. కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరినా ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రజలు విమర్శిస్తున్నారు.

## చర్యలు తీసుకోవద్దు

### వివేకానంద హత్యకేసులో అవినాశ్ పాత్ర

### తీర్పు వచ్చే వరకు చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు

**హైదరాబాద్,మార్చి13(ప్రజామంటలు):** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తనపై సీబీఐ తీవ్రమైన చర్యలు తీసుకోకుండా ఆదేశించాలంటూ కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. అవినాష్ విచారణకు సంబంధించిన వివరాలను సీల్డ్ కవర్‌లో



హైకోర్టుకు సీబీఐ అందించింది. 10 డాక్యుమెంట్లు, 35 మంది సాక్షుల వాంగ్మూలాలు, కొన్ని ఫొటోలను కోర్టుకు సమర్పించింది. అవినాష్ విచారణను ఆడియో, వీడియో ద్వారా రికార్డు చేస్తున్నట్లు కోర్టు దృష్టికి సీబీఐ తీసుకొచ్చింది. కేసుకు సంబంధించిన ఆధారాలను ధ్వంసం చేయడంలో అవినాష్ పాత్ర ఉందని.. ఆయనపై తీవ్ర చర్యలు తీసుకోవద్దంటూ ఆదేశాలు ఇవ్వొద్దని హైకోర్టును కోరింది. వాదనలు విన్న ధర్మాసనం.. తీర్పు వెల్లడించే వరకు అవినాష్‌ను అరెస్టు చేయొద్దని సీబీఐను ఆదేశిస్తూ తీర్పును రిజర్వ్ చేసింది. తదుపరి విచారణపై స్టే ఇవ్వాలన్న పిటిషన్‌పైనా ఉన్నత న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. భాస్కర్‌రెడ్డిని విచారణ అంశం హైకోర్టులో ప్రస్తావనకు వచ్చింది. విచారణ హైదరాబాద్‌కు బదిలీ అయితే కడపకు ఎందుకు పిలిచారని ప్రశ్నించింది. కడపలో విచారణకు తాము పిలవలేదని సీబీఐ తెలిపింది. మరోవైపు సీబీఐ ఆఫీసు వద్ద అవినాష్ ప్రెస్‌మీట్‌పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు దర్యాప్తు జరుగుతుండగా ప్రెస్ మీట్ ఏంటని ప్రశ్నించింది.

## ఆస్కార్ కూడా మోడీ వల్లే వచ్చిందంటారేమో

### బిజెపి నేతలకు కెటిఆర్ చురకలు

**హైదరాబాద్,మార్చి13(ప్రజామంటలు):** ఆర్ఆర్ఆర్ పాటకు ఆస్కార్ వచ్చిన నేపథ్యంలో.... నాటు నాటు పాటకు మోడీ వల్లే అవార్డు



వచ్చిందని... మతోన్మాద వ్యక్తులు చెప్పుకుంటాయేమోనని మంత్రి కెటిఆర్ ఎద్దేవా చేశారు. ప్రతిష్టాత్మక ఆస్కార్ వేదికపై ఆర్ఆర్ఆర్ నాటు నాటుకు ఆస్కార్ అవార్డ్ దక్కింది. 95వ అకాడమీ అవార్డులలో తెలుగు సినిమాకు ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో అవార్డ్ దక్కింది. దిగ్గజ దర్శకుడు రాజమౌళి తెరకెక్కించిన ఓ తెలుగు చిత్రం ఆస్కార్‌కి నామినేట్ కావడం ఇదే తొలిసారి. ఆ పురస్కారం అందుకోవడం కూడా మొదటిసారే. ఈ నేపథ్యంలో ఆర్ఆర్ఆర్ మూవీ బృందంపై ప్రశంసల వర్షం కురుస్తోంది. సోషల్ మీడియా వేదికగా పలువురు ప్రముఖులు, నేతలు ఆర్ఆర్ఆర్ టీంకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ పాటను రాసిన చంద్రబోస్ కు కూడా ఆయన శుభాకాంక్షలు చెప్పారు. అయితే ఆర్ఆర్ఆర్ మూవీ విడుదల సందర్భంగా... రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజరు చేసిన వ్యాఖ్యలను కొణతం దిలీప్ గుర్తు చేశారు. ఆర్ఆర్ఆర్ చిత్రంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇలాంటి ద్వేషపూరిత వ్యక్తులను దూరంగా ఉంచుదాం అని అన్నారు. ఈ ట్వీట్‌పై మంత్రి కెటిఆర్ స్పందించారు. నాటు నాటు పాటకు మోడి వల్లే అవార్డు వచ్చిందని ఇలాంటి మతోన్మాద వ్యక్తులు చెప్పుకుంటారేమోనని పేర్కొన్నారు.

## నిర్మల్‌లో కవిత జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**నిర్మల్,మార్చి13(ప్రజామంటలు):** తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను నిర్మల్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ముఖ్యతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈడీ విచారణను ఎదుర్కొంటున్న కవితకు సంఘీభావం తెలిపారు. బీజేపీ వైఫల్యాలను బలంగా ఎండగడుతున్నందుకే మహిళా అని కూడా చూడ కుండా కక్ష కట్టారని, ప్రణాళికా బద్ధంగా కవితను టాగెంట్ చేసి, అప్రతిష్టపాలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. దర్యాప్తు సంస్థలపై గౌరవంతోనే కవిత ఈడీ విచారణకు హాజరయ్యారని, విచారణకు పూర్తిగా సహకరిస్తున్నారని చెప్పారు. ధైర్యంగా పోరాటం చేస్తున్న కవితను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. తెలంగాణ సమాజం మీ వెంటే ఉందని అధైర్యపడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ, నిర్మల్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు మారుగొండ రాము, మున్సిపల్ కౌన్సిలర్లు, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శోభకృత్ నామ సంవత్సర
## త్రైత సిద్ధాంత కాలమానికల ఆవిష్కరణ

**ఎల్కతుర్తి మార్చి 13 (ప్రజామంటలు):** త్రిమత ఏకైక గురువు , ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి , శ్రీ ఆచార్య ప్రభోదనంద యోగీశ్వర్ల దివ్య ఆశీసులతో త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్ -(త్రైత శకం-45) లను ఎల్కతుర్తి అటవీ



శాఖ పోలీసులు సెక్షన్ ఆఫీసర్స్ పీ.వెంకటేశ్వర్లు గారు, బి. శివాజీ గారు ఆవిష్కరించారు అనంతరం అటవీ శాఖలోని సిబ్బంది అందరికీ కేలండర్ లను వితరణ చేయడమైనది. సృష్టి ఆది నే యుగాది అంటారు.. యుగాదికి గుర్తుగా ఆదివారం (యుగంఆది) ఉందని, పండుగ లలో యుగాది మొదటిది అని, యుగాది సృష్టి ఆవిర్భావం జరిగిన రోజు కావున ప్రతి ఒక్కరూ యుగాది తెలుసుకోవాలని కోరారు. క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షుడు, సభ్యులు సదానిరంజన్ సిద్ధాంతి, రాణి, శివనరయన సింగ్, రేవతీ, వెంకట్, కల్పన, సుమన్, కల్యాణి, స్రవంతి, రాకేష్,లింగమూర్తి, కావ్య, క్షేత్రగ్న, కీర్తన్ సింగ్, సాకేత్ సింగ్, లక్ష్మీ, క్షేత్రగ్న, విక్రమ్, రేణుకా పెండ్యాల బాబూ మరియు ఫారెస్ట్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగినది.

## ఢిల్లీ వెళ్ళిన జగిత్యాల వైఎస్సార్ టిపి నేతలు

**జగిత్యాల మార్చి 13 (ప్రజామంటలు):** ఢిల్లీలోని జంతర్ మంతర్ లో కాళేశ్వరం అవినీతిపై వైఎస్సార్ టిపి అధ్యక్షురాలు షర్మిల చేపట్టే ధర్నాకు జగిత్యాల వైఎస్సార్ టిపి నేతలు బయలుదేరారు. సోమవారం ఢిల్లీ వెళ్లి ముందు వైఎస్సార్ టిపి జగిత్యాల



జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ మాట్లాడుతూ.... తెలంగాణా లోని కాళేశ్వరం ప్రాజెక్టు లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. దీన్ని నిరసిస్తూ రాష్ట్రంలో చేపట్టిన కార్యక్రమాలను పోలీసుల అండతో అరెస్టులతో అడ్డుకొన్నారన్నారు. జాతీయ స్థాయిలో కాళేశ్వరం అవినీతిని ఢిల్లీ కేంద్రంగా ప్రపంచానికి చాటడానికి షర్మిల జంతర్ మంతర్ లో 14 న ధర్నా చేపడుతున్నారన్నారు. షర్మిల పిలుపు మేరకు ఢిల్లీ వెళ్తున్నామని చెదల సత్యనారాయణ పేర్కొన్నారు. ఆయన వెంట వైఎస్సార్ టిపి నాయకులు గంగాధర్, రాజమ్మ, ప్రేమ్ సాగర్, స్రవంతి తదితరులున్నారు.

## గాంధీ చౌక్ వద్ద ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు


**ధర్మపురి మార్చి 13 (ప్రజామంటలు):** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా ధర్మపురి లోని గాంధీ చౌక్ వద్ద కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ కవిత కు జన్మదిన శుభాకాంక్షలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు ఎడ్ల చిట్టిబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్, జెడ్పిటిసి బత్తిని అరుణ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, జిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు శ్రీ ఆకుల రాజేష్ గారు, మున్సిపల్ కౌన్సిలర్లు వేణు, బండారి అశోక్, లక్ష్మణ్, తరాల కార్తీక్, మరియు శ్యామ్, చుక్క రవి, సురేందర్, వెంకటేశ్వరరావు, రాజ మల్లయ్య, భగవంతరావు, లసెట్టి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## కవిత పుట్టినరోజున పాడ్స్, పెన్ను స్వీట్స్ పంపిణీ

**జగిత్యాల మార్చి 13 (ప్రజామంటలు):** జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలలో భాగంగా తారకరామా నగర్ 48, 47 వ వార్డులో ఉర్దూ



మీడియం మరియు తెలుగు మీడియం హైస్కూల్ పిల్లలకు ఎగ్జామ్ పాడ్స్, పెన్ను మరియు స్వీట్స్ పంపిణీ చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ దేవేందర్ నాయక్ రాథోడ్, రాగుల పరుశురామ్ గౌడ్, తెలంగాణ సాంస్కృతిక సారధి సమన్వయకర్త నాయకులు వకుళాభరణం సామ్రాట్, సైఫోద్దీన్ తెలంగాణ జాగృతి నాయకులు.

## విద్యుత్ ఘాతంతో యువరైతు గూడూరు రాజు మృతి

**జనగామ మార్చి 13 (ప్రజామంటలు):** జనగామ మండలంలోనొ అడవికేశ్వపూర్ గ్రామానికి చెందిన యువరైతు గూడూరు రాజు (25) విద్యుత్ ఘాతంతో మృతి. బొమ్మకూరు రిజర్వాయర్ నీటి మట్టం పూర్తిగా తగ్గడంతో, తుములో మోటారు



వెయ్యడానికి వెళ్ళారు. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఘటన స్థలానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను బీజేపీ నాయకులు ముక్కెర తిరుపతి రెడ్డి, గిరిజన మోర్చా అధ్యక్షులు రాం కోటి పరామర్శించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం
# ఏం చేసిందో రేవంత్ రెడ్డి చెప్పాలి

◆ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ భోగ శ్రావణి

**జగిత్యాల మార్చి 13 (ప్రజామంటలు):** టిపిసిసి అధ్యక్షుడు ఇటీవల జగిత్యాల పర్యటనలో భాగంగా బిజెపి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పై చేసిన వ్యాఖ్యల పట్ల జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ బిజెపి నాయకురాలు డా భోగ శ్రావణి స్పందించారు. ఈ మేరకు పట్టణంలోని బృందావన్ హొటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రావణి పీసీసీ అధ్యక్షుడు కి కౌంటర్ ఇచ్చారు. పసుపు రైతులకు అరవింద్ ఏం చేశాడని ప్రశ్నించిన రేవంత్ రెడ్డి ముందుగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఏం చేసిందో చెప్పాలన్నారు. ధర్మపురి అరవింద్ జగిత్యాల పసుపు రైతులకు మద్దతు ధర కల్పించడంతో పాటుగా సుగంధ ద్రవ్యాల రీజినల్ బోర్డు ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు. మ్యాంగో రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని జగిత్యాల నుండి ఢిల్లీకి ప్రత్యేక కిసాన్ రైలు ఏర్పాటు చేసిన ఘనత బిజెపికి అందుకు కృషి చేసిన ధర్మపురి అరవింద్ కే దక్కుతుందన్నారు. సుదీర్ఘంగా పాలించిన కాంగ్రెస్ హయాంలో ఎన్ని కొత్త రైల్వే లైన్లు తీసుకువచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునేందుకు రేవంత్ పాదయాత్ర చేస్తున్నారని దుయ్యబట్టారు. అసలు రేవంత్ చేస్తున్నది బస్సు యాత్రనో పాదయాత్రనో అర్థం కాక కాంగ్రెస్ నాయకులు సతమతమవుతున్నారని ముందుగా రేవంత్ చేస్తున్న యాత్ర పేరేంటో వారికి తెలియజేయాలని ఎద్దేవా చేశారు. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ విషయంలో 2005లో ప్రభుత్వం హౌస్ కమిటీని నియమించిందని అందులో సభ్యులుగా ఉన్న జీవన్ రెడ్డి ఫ్యాక్టరీని తెరిపించడానికి ఎందుకు కృషి చేయలేదో చెప్పాలన్నారు. జగిత్యాల యావర్ రోడ్డు గురించి మాట్లాడిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి రోడ్లు భవనాల శాఖ మంత్రిగా పనిచేసిన సీనియర్ నాయకులు యావర్ రోడ్డు విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహించారో ముందుగా ఆయననే అడగాలన్నారు. బిజెపి బిఆర్ఎస్ రెండు ఒకటేనని రేవంత్ చేసిన వ్యాఖ్యలను శ్రావణి ఖండించారు. మహిళా బిల్లు కోసం ఢిల్లీలో జరిగిన నిరసనకు వెళ్లిన బిఆర్ఎస్ మహిళా నాయకులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన భార్యతో భేటీ అయ్యారని కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకటేనని చెప్పడానికి ఇంతకన్నా ఎక్కువ ఎం కావాలన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కేంద్రంలో



రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని ఆశా భావం వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చాక ఇథనాల్ ఫ్యాక్టరీ పెట్టి రైతులను ఆదుకుంటామని అన్నారు. బిజెపి స్టేట్ చీఫ్ బండి సంజయ్ పై అరవింద్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో వారిద్దరి మధ్య గ్యాప్ రావడానికి మీరే కారణమా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు బదులుగా బిజెపి అంటేనే ఒక కుటుంబమని ఎవరి మధ్య ఎలాంటి విభేదాలు లేవని కుండ బద్దలు కొట్టారు. బిజెపి కార్యాలయం నుండి వచ్చిన పిలుపుమేరకే ఎంపీ అరవింద్ సూచన ప్రకారం తన కేంద్ర మంత్రి అమిత్ షా కు స్వాగతం పలికేందుకే వెళ్లానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ చిలకమర్రి మదన్ మోహన్, పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్ కుమార్, రూరల్ మండల అధ్యక్షులు నలువల తిరుపతి, సారంగపూర్ మండల అధ్యక్షులు ఎండబట్ల వరుణ్, రంగు గోపాల్, మోహన్ రెడ్డి, మెరుగు ఉమేష్, పూరెల ప్రశాంత్, మెకొండ రాజశేఖర్, సురేష్ పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**జనగామ మార్చి 13 (ప్రజామంటలు):** మార్చి 15 నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. సోమవారం, జనగామ పట్టణంలోని ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏబీవీ జూనియర్ కళాశాలలో పరీక్షలు నిర్వహించబోయే కేంద్రాలను ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి బి.శ్రీనివాస్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈనెల 15 నుండి జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా (18) సెంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయా సెంటర్లలో విద్యార్థులకు కావలసిన వసతులు త్రాగునీరు, టాయిలెట్స్, టేబుల్స్, విద్యుత్, తదితర సౌకర్యాలను పరిశీలించారు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు, ప్రతి సెంటర్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు, పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలలో ప్రత్యేక కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్లను ఇప్పటికే తెలియపరచడం జరిగిందని అన్నారు, విద్యార్థులు మనోధైర్యంగా పరీక్షలు రాసేందుకు వారికి గైడెన్స్ ఇచ్చేందుకు టెలీ మానస్ అనే టోల్ ఫ్రీ నెంబర్ 14416 ను ఏర్పాటు చేసినట్లు ఈ నెంబరు కు కాల్ చేసి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒత్తిడిని జయించేందుకు ఈ టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయొచ్చని అన్నారు, ఇంకా హాల్ టికెట్ అందని విద్యార్థులు ఆన్లైన్



ద్వారా డౌన్లోడ్ చేసుకావాలన్నారు, పరీక్షలు నిర్వహణ కోసం ప్రత్యేక సిబ్బందిని సిట్టింగ్, ఫ్లయింగ్, స్క్వాడ్స్ నియమించామని ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారము అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పరీక్షలు నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని అదనపు కలెక్టర్ తెలిపారు.

## లయన్స్ సేవా సామ్రాజ్యంలో పురోగమిస్తున్న నాయకుడు

◆ గవర్నర్ కన్న పరశురాములు

**హన్మకొండ మార్చి 13 (ప్రజామంటలు):** మూడున్నర దశాబ్దాల కాలంగా లయన్స్ సేవా సామ్రాజ్యంలో ప్రాథమిక స్థాయి నుండి అంచలంచెలుగా ఎదిగిన కొద్దీ ఒదుగుతు పురోగమిస్తున్న నాయకుడు 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అని ఆ జిల్లాకు చెందిన పూర్వ జిల్లా గవర్నర్ లు అన్నారు. ఆదివారం రాత్రి హన్మకొండ పి ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ ఎన్ వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన లయన్స్ గవర్నర్ అభినందన సభ లో పలువురు నాయకులు పూర్వ జిల్లా గవర్నర్ లు పాల్గొని ప్రసంగించారు. జిల్లా గవర్నర్ కన్న పరశురాములు లయనిజం ప్రస్థానంతో గురించి విశ్లేషిస్తు పూర్వ జిల్లా గవర్నర్ లయన్ పొట్లపల్లి శ్రీనివాస రావు సభకు పరిచయం చేసారు. గవర్నరు పని తీరు ప్రతిభా పాటవాలను అభినందిస్తూ పూర్వ జిల్లా గవర్నర్ లు డా. కుందూరు రాజేందర్ రెడ్డి, పోకల చందర్, కవి గాయకుడు ఎం. ఉపేందర్ ఇతర క్యాబినేట్ సభ్యులు అభినందన అక్షర జల్లులు కురిపించారు. కార్యక్రమ నిర్వహణ బాధ్యతలతో పాటు చక్కని ఆతిథ్యం ఇచ్చిన హన్మకొండ కాకతీయ క్లబ్ తోపాటు నగరంలోని క్లబ్ లతో పాటు జిల్లా లోని అనేక క్లబ్ ల సారథులు పాల్గొని కన్నా దంపతులను శాలువాలు మమొంటోలతో సన్మానించి అభినందించి ఆశీర్వదించారు. ఇంకా ఈ కార్ర్యమంలో సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్ లు డా. డి. లవకుమార్ రెడ్డి, పి. సంపత్ రెడ్డి, డా. కే. సుధాకర రెడ్డి,




కొత్త పల్లి జాన్ బన్నీ, టి. లక్ష్మీ నరసింహారావు, ముచ్చా రాజిరెడ్డి ప్రొఫెసర్ వి. గోపాల్ రెడ్డి, జిల్లా మైక్రో క్యాబినేట్ సభ్యులు, రీజియన్ చైర్మన్ లు, జోన్ ఛైర్మన్ లు జిల్లా చైర్మన్ లు, వివిధ క్లబ్ ల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు.

## మహిళలను ప్రోత్సహిస్తున్న వి నెట్ ఫౌండేషన్

**హుస్నాబాద్ 13 మార్చి (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలోని వైశ్య భవన్ లో వీ-నెట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని కోఆర్డినేటర్ గంగిశెట్టి గాంధీ స్టేజ్ కోఆర్డినేటర్ గంగం రజిత నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంస్కృతి మరియు కళలను ప్రోత్సహించడం వీ-నెట్ ఫౌండేషన్ ఉద్దేశమని అన్నారు. హుస్నాబాద్ లో పుట్టి పెరిగి అమెరికాలో స్థిరపడిన ఎర్రం రఘునందన్ రెడ్డి తాను పుట్టి పెరిగిన ప్రాంతానికి ఏదైనా చేయాలనే దృఢ సంకల్పంతో మిత్రుల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని గుర్తు చేశారు. అందులో భాగంగానే సమాజంలో గృహిణుల పాత్ర చాలా ముఖ్యమైనది అని గ్రహించి వారికి ఏదైనా మంచి ఉపయోగకరమైన పని చేయాలి తన సంస్థ ద్వారా అని ఆచరణలోకి తీసుకొచ్చి 250 మంది గృహిణులకు పైగా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. అనంతరం మహిళలను శాలువాతో సత్కరించి




అవార్డులను ప్రధానం చేశారు. మహిళలచే నిర్వహించిన కోలాటం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో చిట్టి రమాదేవి, కన్యాకుమారి, లత, విజయ, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ కుమ్మర్ల సంఘం రాష్ట్ర కమిటీ రద్దు

**జనగామ మార్చి 13 (ప్రజామంటలు):** తెలంగాణ కుమ్మర్ల సంఘం 1355/2007 రాష్ట్ర కమిటీ కమిటీని రద్దు చేస్తూ లీగల్ గా న్యాయపరంగా త్వరలో రాష్ట్ర కమిటీ ఎన్నుకుంటామని తెలంగాణ కుమ్మర్ల సంఘం 1355/2007 రాష్ట్ర వ్యవస్థాపక



అధ్యక్షుడు ఆకారపు మోహన్ తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎలాంటి పదవులు లేవని తెలిపారు. ఎన్నిక జరిగేంతవరకు తాత్కాలికం రాష్ట్ర కన్వీనర్లుగా ఏనుగుతల యాదగిరి, జనగామ జిల్లా పైడిపాల రాజేశ్వర్ హనుమకొండ జిల్లా, రుద్రారం సురేష్ ములుగు జిల్లా, నిడిగొండ లక్ష్మణ్ రంగారెడ్డి జిల్లా, కానుగుల రాజు, భూపాలపల్లి జిల్లా సర్పంచ్, కన్వీనర్లుగా కొనసాగుతారని తెలిపారు.

## గాంధీ ఆసుపత్రిలో పేషంట్ ఆత్మహత్య

**సికింద్రాబాద్ మార్చి 13 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చిలకలగూడ పోలీసుల కథనం ప్రకారం.... కవాడిగూడ ముగ్గుబస్తీకి చెందిన సాయి (23) అనే యువకుడు ఈనెల 10 న పాయిజన్ సేవించగా ట్రీట్మెంట్ కోసం గాంధీ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. 3వ ఫ్లోర్ లో ట్రీట్మెంట్ పొందుతున్న సాయి ఉన్నట్టుండి వైద్య సిబ్బందికి ఎవరికి చెప్పకుండా ఈనెల 12 ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో 7వ ఫ్లోర్ కు వెళ్ళి అక్కడ మెట్ల వద్ద చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తర్వాత గమనించిన వార్డుబాయ్ సురేశ్ సూపర్ వైజర్ కు చెప్పగా, అతడు పోలీసులకు సమాచారం అందించారు. ఆత్మహత్యకు కారణాలు తెలియదని, డెడ్బాడీని మార్చురీకి తరలించామని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చిలకలగూడ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ తెలిపారు.



ఎల్కతుర్తి గ్రామంలో డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థి ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య. కారణాలు తెలియాల్సి ఉంది.



## కాళేశ్వర ముక్తేశ్వర
## ఆలయ మండలి ప్రమాణస్వీకారం

**మహాదేవపూర్ మార్చి 13 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలకమండలి పాలకమండలి సభ్యులు ఈరోజు ప్రమాణ



స్వీకారం చేశారు. దేవస్థానంలో ఈఓ మహేష్ చేతుల మీదుగా మధ్యాహ్నం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని నిర్వహించారు. 14 మంది డైరెక్టర్లు కలిసి చైర్మన్ గా లింగంపల్లి శ్రీనివాసరావు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గండ్ర జ్యోతి, భూపాలపల్లి జిల్లా జెడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని, ఎంపీపీ బి. రాణి బాయ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పెండ్యాల మమత, నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ కోర్టు ఆవరణలో
## న్యాయదేవత విగ్రహావిష్కరణ

**సికింద్రాబాద్ మార్చి 13 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ సివిల్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద మురళి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయదేవత విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంద మురళి ముదిరాజును ఆల్ ఇండియా ముదిరాజ్ సమాజ్



ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్ సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్, తరుణ్, సత్యనారాయణ, స్వామి, శేఖర్, జై సింహ తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### షీ టీం ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ విద్యార్థినిలకు అవగాహన

**పెగడపల్లి మార్చి 13 (ప్రజామంటలు):** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పెగడపల్లి మోడల్ స్కూల్ లో షీ టీం, ఏహెచ్టీ యూ, సైబర్ క్రైమ్ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురి




అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరాల గురించి విద్యార్థులు తమ ఇంట్లో ఉన్న తల్లిదండ్రులకు ఇరుగుపొరుగు వారికి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో మహిళలు హక్కులు, రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 7330711080 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. అదే విధంగా షీ టీం పని విధానం, పోక్సో ఆక్ట్, ఈవిటిజింగ్, ర్యాగింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, అమ్మాయిల వేధింపులు, పై అవగాహన కల్పించారు. యొక్క కార్యక్రమంలో షీ టీమ్ ఏ.ఎస్.ఐ. వాలీబెగ్, మహిళా కానిస్టేబుల్స్ సౌజన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ. సుధాకర్ వివాహ వార్షికోత్సవం

### విద్యార్థులకు పాడ్స్, కంపాక్స్ బాక్సుల పంపిణి

**చిగురుమామిడి మార్చి 13 (ప్రజామంటలు):** చిగురుమామిడి ఎస్.ఐ. సుధాకర్ 12 వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా చిగురుమామిడి మండలం లోని చిన్న ముల్కనూర్ గ్రామంలోని మోడల్ స్కూల్ లో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ కు అందించారు. అలాగే మండలంలో అన్ని





ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల కొరకు పరీక్ష ప్యాడ్, కంపాక్స్ బాక్సులను మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి కి అందించారు.


**20 వ సారి రక్తదానం చేసిన ఎస్సై**

వివాహ వార్షకోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రసూతి దవాఖానలో బీ పాసిటివ్ రక్తం అత్యవసరం ఉన్నదని సమాచారం రావడంతో కరీంనగర్ లోని ప్రభుత్వ రక్త నిధి కేంద్రానికి వెళ్ళి రక్తదానం చేసారు. ఇలా రక్తదానం చేయడం ఇది 20వ సారి. అత్యవసర పరిస్థితుల్లో పెళ్లిరోజు సందర్భంగా రక్తదానం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించింది తెలిపారు.

## జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు 'కవిత' జన్మదిన వేడుకలు

### నిత్యావసరాల సరుకులు పంపిణీ

**జగిత్యాల మార్చి 13 (ప్రజా మంటలు :** ఎమ్మెల్సీ భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క జన్మదినం సందర్భంగా పట్టణ కౌన్సిలర్ ఆధ్వర్యంలో మిషిన్ కాంపౌండ్ లో కేక్ కట్ చేసి అనంతరం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డా. గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్, కౌన్సిలర్ల చేతుల మీదుగా 25 మంది నిరుపేదలకు నిత్యావసరాల సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.... మరి ఎమ్మెల్సీ పై కక్షపూరితంగా ఇష్టం



ఉన్నట్టు మాటలు అనడం బిజెపి నాయకులకు సరికాదు అన్నారు. జగిత్యాల నిరుపేదల కొరకు నూకపల్లిలో డబల్ బెడ్ రూమ్ నిర్మాణం ముఖ్యమంత్రి తో మాట్లాడి 4500 ఇండ్లు నిర్మాణం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నందుకు ఎమ్మెల్సీ కవితక్కకు, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు పట్టణ ప్రజల తరపున కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు ముస్కు నారాయణరెడ్డి, రాజ్ కుమార్, గంగ మల్లు నవీన్, రేణుక మొగిలి,సింగం పద్మ సింగరావు, ప్రేమలత సత్యం, గంగ సాగర్, లావణ్య ప్రవీణ్, పట్టణ ఉపాధ్యక్షులు ఆనంద్, దూమాల రాజకూమర్, భిక్షు, సారయ్య, ప్రజలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు ఇంటర్ పరీక్షలు

- ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి
- రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూం నెంబర్ 040-24601010
- విద్యార్థుల కోసం 14416 ద్వారా ఉచిత కౌన్సిలింగ్
- ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

**హన్మకొండ మార్చి 13 (ప్రజామంటలు):** తెలంగాణా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ లతో కలిసి ఇంటర్ వార్షిక




పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లు, సంభందిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. షెడ్యూలు ప్రకారం ఇంటర్ వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులకు అవసరమైన ఏర్పాట్లను ముందుగా పూర్తి చేసు కోవాలని తెలిపారు. ఇంటర్ పరీక్షల సమయంలో విద్యార్థుల కోసం రాష్ట్ర యంత్రాంగం ప్రత్యేకంగా టెలీ మానస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416 ను ఏర్పాటు చేసిందని, పరీక్షల సమయంలో ఆందోళనకు, టెన్షన్ కు గురయ్యే విద్యార్థులు 14416 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేస్తే మానసిక నిపుణులు, వైద్యులు ఉచిత కౌన్సిలింగ్ నిర్వహిస్తారని, రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని, 040-24601010 నెంబర్ నందు సందేహాల నివృత్తి కోసం సంప్రదించాలని, ఇంటర్ పరీక్షల సమయంలో విద్యార్థులకు వివిధ రకాల సేవలు అందించేందుకు.. టిఎస్ బిఐఈ ఎమ్ సర్వీసెస్ మొబైల్ యాప్ వినియోగించుకోవాలని, పరీక్షా కేంద్రం వివరాలు ఆ యాప్ లో ఉంటాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణ కోసం మొత్తం 49.పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 35142మంది విద్యార్థులు హాజరవుతున్నారని, ఇందులో మొదటి సంవత్సరంలో 18630మంది విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 16512 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. సందేహాల నివృత్తి కోసం జిల్లాలో 9502743435, 9966440775 నంబర్ల తో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. దూర ప్రాంతాల విద్యార్థులు ఆర్టీసి బస్సులలో ఉదయం 8 గంటలలోగా పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా,



ప్లాన్ చేసుకోవాలని, వారికి బస్సులను అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద వైద్య సిబ్బందిని మందులతో అందుబాటులో ఉంచాలని, పరీక్షా కేంద్రంల్లో సీసీ కెమెరాలు పరిశీలించి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. హాల్ టికెట్ డౌన్లోడ్ లో సమస్య ఉంటే జిల్లా ఇంటర్ బోర్డ్ యంత్రాంగానికి సంప్రదించాలని, ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థుల సందేహాలను నివృత్తి కోసం రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం హెల్ప్ లైన్ నంబర్ 040-24601010, 040- 24655027 లను ఏర్పాటు చేసిందని, ఈ సౌకర్యంను విద్యార్థులు వినియోగించుకొనే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ లు, డిఎంహెచ్ఓ, ఆర్టీసీ, ఇంటర్ మీడియట్ అధికారి గోపాల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## విలేఖరులకు రక్షణ కల్పించాలి

- దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి
- టియూడబల్యూజే (ఐజేయయూ) అధ్యక్షులు చీటీ శ్రీనివాస్ రావు

**జగిత్యాల మార్చి 13 (ప్రజామంటలు):** జిల్లాలో పనిచేస్తున్న విలేఖరుల దుస్థితి దిన దిన గండంగా మారిందని, అందుకే విలేఖరులకు రక్షణ కల్పించాలని జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాస్ రావు అన్నారు. జగిత్యాల జిల్లా మెట్ పెల్లి టౌన్ రిపోర్టార్ గా (ఆంధ్రజ్యోతి) లో పని చేస్తున్న వేణుగోపాల్ రావు పై శనివారం రాత్రి 11 గంటల సమయంలో గుర్తు తెలియని దుండగులు దాడులకు పాల్పడడం దురదృష్టకరం అన్నారు. కేవలం తనపై వార్తలు రాసాడనే నెపంతో ఈ దాడి జరిగిందని సదరు రిపోర్టర్ పేర్కొన్నారని, వార్త రాస్తే దాడులకు దిగడం ఇదేం సంస్కృతి అని ప్రశ్నించారు. రెండు రోజుల క్రితం దాడి జరిగిన, నేటికీ పోలీసులు కేవలం కేసు నమోదు చేశారాని పేర్కొన్నారే తప్ప, నిందితులను అరెస్ట్ ఎందుకు చేయడం లేదని అయన ప్రశ్నించారు. విలేఖరిపై దాడికి పాల్పడ్డ వారిని వెంటనే అరెస్ట్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలేఖరిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, బాధిత విలేఖరికి న్యాయం జరగని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిస్తామని అయన పేర్కొన్నారు. దాడికి నిరసనగా రేపు మంగళవారం అన్నీ మండల కేంద్రాల్లో నిరసనలు తెలుపాలని శ్రీనివాస్ రావు పిలుపునిచ్చారు.



ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోరపల్లి ప్రదీప్ కుమార్, జిల్లా సభ్యులు రాజ్ కుమార్, దూడం శ్రీశైలం, పాత్రికేయులు ముక్క వేణుగోపాల్, బద్దెనపెల్లి మల్లేశం, అల్లాల రాజేంధర్, సంపూర్ణ చారి, షఫీయొద్దీన్, కోల హరీష్, సామ మహేష్, రాజు, కడార్ల రంజిత్, నరహరి, చింత లక్ష్మణ్, శ్రీనివాస్, హరీష్ తదితరులున్నారు.

## ఎంఎల్సీ కవిత జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే వొడితల

**హుస్నాబాద్ 13 మార్చి (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అంబేడ్కర్ చౌరస్తాలో తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు బానోతు కిషన్ నాయక్ గారి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీష్ కుమార్ పార్టీ శ్రేణులు గిరిజన సంఘాల నాయకులు కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో బిఆర్ఎస్ పార్టీ ఎదగకూడదనే ఉద్దేశ్యంతో రాజకీయ ఒత్తిడి తీసుకురావడానికే లిక్కర్ స్కాం లో ఎమ్మెల్సీ కవిత పై ఈడి చేత విచారణ చేపిస్తున్నారన్నారు. తనకు తెలిసి లిక్కర్ స్కామ్ లో కవితకు ఎలాంటి సంబంధం లేదని, కేవలం రాజకీయ కోణంలోనే బిజెపి వాళ్లు వాడుకుంటున్నరన్నారు. ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు కవితకు అండగా ఉంటారని, ఎలాంటి మచ్చ లేకుండా కవిత ఆరోపణ నుండి బయటపడుతుందన్నారు... ఈ కార్యక్రమంలో నిర్వాహక అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, అక్కన్నపేట జెడ్పిటిసి భూక్యా మంగా శ్రీనివాస్ నాయక్, మాజీ జెడ్పిటిసి మలోతు రామచందర్ లంబాడి హక్కుల పోరాట సమితి



రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గుగులోతు రాజు నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ నాయకులు గుగులోతు తిరుపతి నాయక్, గిరిజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రీతి మృతి పై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి

**జనగామ మార్చి 13 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రాష్ట్రవ్యాప్తంగా లంబాడ హక్కుల పోరాట సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా డాక్టర్ ప్రీతి ఆత్మహత్య కు నిరసనగా ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ కి మెమోరాండం అందజేశారు. డాక్టర్ ప్రీతి హత్య గావింపబడి రెండు వారాలు గడుస్తున్న ఎంజీఎం సూపర్డెంట్ హెచ్ ఓ డి కెఎంసి ప్రిన్సిపాల్ పై ఎటువంటి చర్య తీసుకోకుండా నామ మాత్రపు జవాబుతో దాటవేసి ధోరణిలో ఈ ప్రభుత్వం హత్యను కప్పిపుచ్చు కోవడానికి నిరసనగా డాక్టర్ ప్రీతి మృతి పై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని, మృతికి కారకుడైన సైఫ్ పై హత్యా నేరం నమోదు చేయాలని, డాక్టర్ ప్రీతి కుటుంబంలో గెజిటెడ్ ఆఫీసర్ స్థాయి ఉద్యోగం ఇవ్వాలని, వారి కుటుంబానికి 5 కోట్ల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, దిశ నిర్భయ కేసులలో మృతి చెందిన వారిపై తీసుకోవచ్చే చట్టాలు డాక్టర్ ప్రీతి పేరుపై తీసుకురావాలని, జనగామ జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసే మెడికల్ కాలేజీ పేరును డాక్టర్ ప్రతీ పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో బానోత్ వసంత్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు నరేందర్ పవర్ ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బానోత్ బిక్షపతి నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు ధరావత్ సురేష్ నాయక్ ధరావత్ రాజేష్ నాయక్




కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జెర్రిపోతుల కుమార్, బీఎస్పీ మానుపాటి సోమలక్ష్మి, వైహెచ్పి ఎస్. హెచ్. శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు బానోత్ జేత్రామ్ నాయక్, సర్పంచ్ నాయక్ వేణు, అశోక్, జితేందర్ నాయక్, వెంకట్రావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే మాస్టర్ కొయ్యడ రవి ఆద్వర్యంలో ఆత్మరక్షణ శిక్షణ

**జనగామ మార్చి 13 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలోని ఎస్ ఎం.ఆర్. గార్డెన్స్ లో జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా, తెలంగాణ బాలికల ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమం కరాటే మాస్టర్ కొయ్యడ రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి జనగామ జిల్లా పరిషత్ చైర్మన్



పాగాల సంపత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... ఆత్మ విశ్వాసం కోసం కరాటే చక్కని సాధనమని అన్నారు. మానసిక శారీరక ఎదుగుదల కు ఉపయోగపడుతుందని అన్నారు. కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ విద్యార్థులు కరాటే విద్యను నిరంతర సాధనగా మలచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన బాలికలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.వో. మధు మోహన్, జిసిడిఓ గౌసియ, మాస్టర్ సుదర్శన్, ఎం. రాజు, కౌన్సిలర్ అనిత, జి. కృష్ణ, కరాటే మాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీపీ నక్క శంకరయ్య

**గొల్లపల్లి మార్చి 13 (ప్రజామంటలు):** అంద రహిత సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నక్క శంకర్ అన్నారు. సోమవారం గొల్లపెల్లి మండలం ఇస్రాజ్ పల్లె గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించగా జెడ్పిటిసి గోస్కుల జలంధర్ తో కలిసి ఎంపీపీ పాల్గొన్నారు. సర్కార్ అన్ని వర్గాల ప్రజల కోసం ఎన్నో వినుత సంక్షేమ పథకాలను



ప్రవేశం పెట్టి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని చేస్తున్నారు. అందులో భాగంగా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని దీని సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని సూచించారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ సహకారంతో మండలం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడుస్తుందని పేర్కొంటూ మండల అభివృద్ధి మండల ప్రజల సంక్షేమానికి ప్రత్యేక చొరవ చూపుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ కు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్, డా. పుల్లారావు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమున్న రోగులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు, ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్, నాయకులు కందుకూరు చిరంజీవి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## జి.పి. కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కలెక్టరేట్ ముందు ధర్నా

**జనగామ మార్చి 13 (ప్రజామంటలు):** గ్రామపచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని జిల్లా కలెక్టరేట్ ముందు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్( సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా కార్యక్రమం నిర్వహించి వంటా వార్పుతో కలెక్టరేట్ ముందు సహపంక్తి భోజనాలు చేసి వినూత్నంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి



రాపర్తి రాజు మాట్లాడారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటి జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ %ఛ% వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తిని వెంకన్న నారోజు రామచంద్రం సిఐటియు జిల్లా కోశాధికారి సుంచు విజయేందర్ గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా నాయకులు మల్లాచారి, బసవ రామచంద్రు రామ్ నారాయణ గుర్రం లాజర్ బోస్ రాజు తిప్పారపు యాకూబ్, జగన్, కుంభం రాజు, బాలనర్సయ్య, సత్యనారాయణ, రమేష్, వెంకట్ రెడ్డి, ఐలయ్య, వెంకటరమణ, శ్యామ్, గంగరబోయిన మల్లేష్ రాజ్, సుదర్శన్, వివిధ మండలాల నుండి పెద్ద సంఖ్యలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## టీచర్ల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన మాజీ మంత్రి

**సికింద్రాబాద్ మార్చి 13 ( ప్రజామంటలు):** సనత్ నగర్ నియోజకవర్గం బల్కంపేట్ రోడ్డులో ఉన్న ఆర్ అండ్ బీ కార్యాలయంలోని ఉపాధ్యాయ



ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని సోమవారం ఎన్డీఎంఏ మాజీ వైస్ చైర్మన్, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులను అడిగి ఓటింగ్ సరళిపై ఆయన ఆరా తీశారు. ఇక్కడి కేంద్రంలో 164 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా, ఇందులో ఏకంగా మహిళా ఓటర్లు అత్యధికంగా 117 మంది ఉండటం శుభపరిణామం అని మర్రి శశిధర్ రెడ్డి అన్నారు. మహిళా చైతన్యానికి ఇది నిదర్శనంగా పేర్కొన్నారు. ఆయనతో పాటు సనత్ నగర్ బీజేపీ నేతలు ఉన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన
# సావిత్రి భాయి పూలే ఫౌండేషన్

**జనగామ మార్చి 13 (ప్రజామంటలు):** జనగామ రైల్వే స్టేషన్ రోడ్ లో గల ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న తెలుగు మీడియం విద్యార్థులకు సావిత్రి భాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతలు దళిత రత్న



చెప్పాల ప్రసాద్, ఎస్ సి వెల్ఫేర్ ఆఫీసర్ నీలం కొర్నిలియస్ సహకారంతో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పరీక్ష ప్యాడ్ లు, పెన్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, దాతలు నీలం కోర్నిలియస్, దళిత రత్న చెప్పాల ప్రసాద్ హాజరయ్యారు. ముఖ్య అతిథి ఉపేందర్ మాట్లాడుతూ విద్యార్థులు సావిత్రి భాయి పూలే, మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయాలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సావిత్రి భాయి పూలే ఫౌండేషన్ అధ్యక్షుడు యాసారపు కరుణాకర్, ప్రధానోపాధ్యాయుడు వి. కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు చొక్కయ్య, కనకయ్య, మురళి, అనిత, పారిజాతం, ఫౌండేషన్ సభ్యులు యాసారపు నర్సింగరావు, భాస్కర్, దడిగా సందీప్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో
## స్వయం పరిపాలన దినోత్సవం

**జనగామ మార్చి13 (ప్రజామంటలు):** ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల బాలురు ఇంగ్లీష్ మీడియం జనగామలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి వారి, వారి పాత్రలను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య



అతిథిగా డిటిడిఓ ప్రేమలత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో విద్యార్థి ఉపాధ్యాయులు వారికి సంబంధించిన సబ్జెక్టుల యందు బోధించడం ఎంత కష్టమో వారి వారి అనుభవాలను వివరించారు. డిటిడిఓ గా దుర్గాప్రసాద్, ఎసిఎంఓ గా భాను, హెడ్ మాస్టర్ గా అభినవ్ పాల్గొన్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులను ప్రోత్సహించడంలో హెచ్ డబ్ల్యు ఓ బి. సోమ్లు, రతన్ సింగ్, రాములు, పరమేశ్వర్, ఛత్రూ, రాజయ్య, ఉపేందర్, వీరన్న, సారయ్య పాల్గొన్నారు.

## పట్టణ విశ్వ బ్రహ్మణ మనుమయ సంఘం
## అధ్యక్షులుగా పులిమామిడి చంద్రయ్య


**మెట్ పల్లి మార్చి 13 (ప్రజామంటలు):** మెట్ పల్లి పట్టణ విశ్వ బ్రహ్మణ మనుమయ సంఘం జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా పులిమామిడి చంద్రయ్య



సమీప అభ్యర్థి సనుగుల మాణిక్యంపై విజయం సాధించారు. సంఘ ఎన్నికల అధికారిగా సిహెచ్ రవీందర్, తంగళ్ళపల్లి నవీన్, సంభోజి నాగభూషణం తెలిపారు. అనంతరం అధ్యక్షులు ఎన్నికల్లో గెలుపొందిన పులిమామిడి చంద్రయ్య కు పలువురు సంఘ సభ్యులు అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానం చేశారు. తన ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రవీందర్, శ్రీధర్, హన్మాండ్లు, రాజేందర్, భూషణం, వెంకన్న, రవి, మారుతీ, గంగాధర్, లక్ష్మణ్, దేవయ్య, నర్సయ్య, లక్ష్మీ రాజ%శ%, సాగర్, గంగాధర్శనం, రాములు, దాము, రాజు, విట్టల్, శ్రీను, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్
## నూతన విశ్రాంతి రూము ప్రారంభం

**మెట్ పల్లి మార్చి 13 (ప్రజామంటలు):** మెట్ పల్లి కోర్టు ఆవరణలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఎమ్మెల్యే నిధుల నుండి నూతనంగా నిర్మాణమైన మెట్ పల్లి బార్ అసోసియేషన్ విశ్రాంతి నూతన రూమును ప్రారంభించినారు. అనంతరం మెట్ పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు



పుప్పాల లింబాద్రి అధ్యక్షతన ఎమ్మెల్యే కి సన్మాన కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే సిడిఎఫ్ నిధులతో న్యాయవాదుల కొరకు రూమ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానా వేణి సుజాత సత్యనారాయణ, అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు ఉపాధ్యక్షుడు రాంబాబు కార్యదర్శి ఆనంద్, న్యాయవాదులు రాజ్ మహమ్మద్, వెంకట నరసయ్య, ఆనంద్ గౌడ్, శ్రీనివాస్, నయీం, సాయి కృష్ణ, వెంకటేశ్వర్లు, శంకర్ రెడ్డి, వర్మ, సుమలత, సురక్ష, రాజేందర్, వెంకటస్వామి, గంగాధర్, వినయ్, మహేష్, శంకర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందుర్తి జిపి ముందు
# 'నల్ల బ్యాడ్జీలతో మౌనం' పాటించిన కార్మికులు

**చిగురుమామిడి మార్చి 13 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామపంచాయతీ కార్మికులు తమ తోటి గ్రామపంచాయతీ కార్మికుడు కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల గ్రామానికి చెందిన కొంగరి బాబు గత నాలుగు ఐదు నెలల నుండి జీతాలు రాక కుటుంబ పోషణ లేక ఆర్థిక ఇబ్బందుల వల్ల తెచ్చిన అప్పులు చెల్లించలేక గ్రామ పంచాయతీ లోనే ఆత్మహత్య చేసుకున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం బంగారు తెలంగాణలో గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు చెల్లించకుండా ఎంతో గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వము వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని, చాలి చాలని వేతనాలతో కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్న కార్మికులను పెద్ద మనసుతో



అలోసించి వేతనాలు పెంచాలని కోంగరి బాబు ఆత్మకు శాంతి కలగాలని సోమవారము ఇందూర్తి గ్రామ పంచాయతి వద్ద నివాళి అర్పించడం జరిగింది. అలాగే నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపడం జరిగింది. ఇందులో భాగంగా తెలంగాణ గ్రామ పంచాయతి కరోభార్ సిబ్బంది యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భింగి గణేష్. ఇంధుర్తి గ్రామ కరోభార్ చెల్పూరి శంకర చారి, గ్రామ పంచాయతి సిబ్బంది, బురికి లక్ష్మణ్, చింతపూల లక్ష్మయ్య, చెలిమాల సంపత్, అందే రాయమల్లు, అల్లేపు వీరయ్య పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతిని
# ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత 'కవిత' దే

**భీమదేవరపల్లి మార్చి 13 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ గ్రామంలో ఎమ్మెల్సీ, భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత జన్మదిన జాగృతి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత జాగృతి తెలంగాణ రాష్ట్ర నాయకులు మూల రాము గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత కవితదేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలకంగా పనిచేసి బంగారు తెలంగాణ నిర్మాణంలో కూడా తనదైన శైలిలో జాగృతి కార్యక్రమాలలో సామాజిక అభివృద్ధికై కృషి చేస్తున్నారు. జాగృతి సేవలు దేశవ్యాప్తం చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ జాగృతిని భారత జాగృతిగా రూపాంతరం చెందించారని, రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా సామాజిక కార్యక్రమాలను చేపడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి మండల అధ్యక్షులు బేర యాదగిరి, జాగృతి నాయకులు




గోపాల్ రెడ్డి, పద్మ, అనురాధ, కరుణశ్రీ, లక్ష్మీ, సంధ్యారాణి, కావేరి తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పద్మారావునగర్‌లో రేణుక ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలు

◆ **పాల్గొన్న మంత్రి తలసాని**

**సికింద్రాబాద్ మార్చి 13 (ప్రజామంటలు):** ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం పద్మారావునగర్ లో తన వ్యక్తిగత నిధులతో పునర్నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, గణపతి హోమం, చండీ హోమం లలో మంత్రి పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంత్రికి ఆలయ పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేసి, పరిమళ ప్రసాదాలను అందచేశారు. మంత్రిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. వందలాది మందికి అన్నదానం నిర్వహించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ పున:ర్నిర్మాణానికి తన స్వంత నిధులు కేటాయించిన మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ కు ఆలయ కమిటీ నిర్వాహకులు సాయిరాం చారి, హరిచారి లు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, పద్మారావు నగర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు హరిచారి,



సాయిరాం చారి, రామకృష్ణ చారి, నర్సింహా చారి, పద్మారావునగర్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిడి బాల్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్ చిత్రీకరణ సమయంలోనే విమర్శలు

**నాటి విమర్శలకు నేటి ఆస్కార్‌తో సమాధానం**

బాహుబలి చిత్రంతో దర్శకధీరుడు రాజమౌళి పేరు దేశమంతా మారుమ్రోగిపోయింది. ఆ తరువాత తన తదుపరి చిత్రం ఆర్ఆర్ఆర్ అని రాజామౌళి ప్రకటించాక చాలా మంది చాలా రకాలుగా విమర్శలు చేశారు. అసలు ఆ టైటిల్ ఎంటని చాలా మంది విమర్శలు చేశారు. అల్లూరి, కొమరం భీమ్ ల చరిత్ర అధారంగా రాజమౌళి సినిమా చేస్తున్నాడని తెలియడంతో చరిత్రను వక్రీకరిస్తున్నారని కొందరు కామెంట్లు చేశారు . అల్లూరి బ్రిటిషర్ల దగ్గర పనిచేయడం ఏంటని, కొమరం భీమ్‌కు బ్రిటిషర్లకు మధ్య సంబంధం ఏంటని చాలా మంది ప్రశ్నించారు. దీనిపై రాజమౌళి క్లారిటీ ఇచ్చిన వివాదాలు ఆగలేదు. సినిమాను అడ్డుకుంటామన్న హెచ్చరికలు కూడా వచ్చాయి. కానీ సినిమా రిలీజ్ అయి ఓ సంచలనం సృష్టించింది. రాజామౌళి టేకింగ్, ఎన్టీఆర్,రామ్ చరణ్ ల నటన, నాటునాటు పాటకు వారిద్దరి డాన్స్, యాక్షన్ విజువల్స్ మ్యూజిక్ వంటి వాటి ముందు ఇలాంటి విమర్శలు నిలవలేకపోయాయి. సినిమా ప్రజల్లోకి దూసుకు పోయింది. పలు ప్రాంతీయ భాషల నుంచి ప్రపంచ స్థాయి భాషల వరకు డబ్ అయి త్రిబుల్ ఆర్ సంచలనం సృష్టించింది. ఇప్పుడు ఆస్కార్ వేదికపై గెలుపు బావుటా ఎగురవేసింది. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో అస్కార్ పురస్కారాన్ని ముద్దాడింది. ఆస్కార్ దక్కించుకున్న తొలి భారతీయ గీతంగా రికార్డు సృష్టించింది. సినీ చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మక అవార్డుగా భావించే ఆస్కార్ పురస్కారాన్ని అందుకుని ప్రతి



భారతీయుడు గర్వపడేలా చేసింది. నాటునాటు పాటకు కీరవాణి స్వరాలు సమకూర్చగా చంద్రబోస్ సాహిత్యం అందించారు, కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు. ప్రేమ్ రక్షిత్ కొరియోగ్రఫీ చేశారు. ఈ పాట సినిమాకే బి÷-గగెస్ట్ హైలెట్ గా నిలిచింది.

# భారతీయులు తలెత్తుకునేలా చేసిన నాటుపాట

**ఆస్కార్ రావడం గర్వంగా ఉందన్న మెగాస్టార్**



బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో ఆస్కార్ అందుకున్న నాటునాటు పాటపై ఇప్పుడు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. ఆస్కార్ అనేది ఇప్పటివరకు ఇండియాకు కలగా ఉండేది.. కానీ రాజమౌళి తన విజన్, దైర్యంతో దాన్ని సుసాధ్యం చేశాడు. వందల కోట్ల భారత గుండెలు గర్వంతో ఉప్పొంగిపోతున్నాయి. నాటునాటు పాట ప్రపంచ అగ్రస్థానన నిలిచింది. ఆర్ఆర్ఆర్ చిత్రానికి పనిచేసిన ప్రతి ఒక్కరికి సెల్యూట్ అంటూ చిరు ప్రకటించారు. నాటు నాటు పాటకు చంద్రబోస్ లిరిక్స్ అందించగా, కీరవాణి మ్యూజిక్ అందించారు. సింగర్స్ కాలబైరవ, రాహుల్ తమ గాత్రంతో పాటకు ప్రాణం పోశారు. ప్రేమరక్షిత్ కొరియోగ్రఫీలో హీరోలు ఎన్టీఆర్, రామ్ చరణ్ తమ డ్యాన్స్ తో పాటను ఇంకో లెవల్ కు తీసుకెళ్లారు. వీరందరి ప్రతిభతో పాటుగా రాజమూళి డైరక్షన్ పాటను ఆస్కార్ అందుకునేలా చేసింది. దక్షిణాది నుంచి ఆస్కార్ గెలుచుకున్న తొలి సినిమాగా ఆర్ఆర్ఆర్ నిలిచింది.

## బీజేపీ నేతను పరామర్శించిన మర్రి పురూరవరెడ్డి

**సికింద్రాబాద్ మార్చి 13 ( ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ బీజేపీ నాయకుడు గోపి శ్రీనివాస్ ను బీజేపీ యువమోర్చా రాష్ట్ర నాయకుడు మర్రి పురూరవరెడ్డి పరామర్శించారు. గోపి శ్రీనివాస్ సోదరుడు దివంగత నాయకులు గోపి నర్సింగ్ రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు



చేసిన కార్యక్రమంలో మర్రి పురూరవరెడ్డి నర్సింగ్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ స్టేట్సెక్రటరీ ఇ. చంద్రశేఖర్, బీజేపీ నాయకులు గుంటి సత్యనారాయణ, గుండ్రమ్ మల్లేశ్, కిరీటా, చంద్రపాల్ రెడ్డి, మంచాల గోపి, పిట్ల శ్రీనివాస్, కె. నరేశ్, పార్శి పరమేశ్, జి. మల్లికార్జున్, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆస్కార్‌లో తేలిపోతున్న ఆర్ఆర్ఆర్ బృందం

**భార్య ఉపాసనతో కలసి హాజరైన రామ్‌చరణ్**

ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఒకటే మాట వినిపిస్తోంది. అదే ఆస్కార్ అవార్డుల వేడుక. 95 వ ఆస్కార్ అవార్డులో వేడుక ఘనంగా జరగగా అందులో ముఖ్యంగా తెలుగు దర్శకుడు రాజమౌళి సాధించిన ఘనత ప్రత్యేకంగా ప్రస్తావించబడుతోంది. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు సాంగ్ కి సంబంధించిన మ్యూజిక్ కి బెస్ట్ ఒరిజినల్ స్కోర్ అవార్డు లభించింది. ఈ అవార్డుని సంగీత దర్శకుడు కీరవాణి లిరిక్ రైటర్ చంద్రబోస్ అందుకున్నారు. ఇక ఆర్ఆర్ఆర్ టీం



అయితే గాల్లో తేలిపోతోంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే రామ్ చరణ్ ఈ వేడుకకు తన భార్య ఉపాసనతో కలిసి హాజరయ్యారు. ఈ రెడ్ కార్పెట్ మీద కూడా గర్భవతి అయిన రామ్ చరణ్ భార్య ఉపాసన నడవడం ఆసక్తికరంగా మారింది. అయితే రెడ్ కార్పెట్ మీద నడిచిన తర్వాత మీడియాతో మాట్లాడుతారు. మాట్లాడిన సమయంలోనే రామ్ చరణ్ దంపతులు పలు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఉపాసన మాట్లాడుతూ నేను ఇక్కడికి రామ్ ని సపోర్ట్ చేయడానికి వచ్చాను. ఆర్ఆర్ఆర్ ఫ్యామిలీలో ఒకరిగా వచ్చాను. నాకు కొంచెం టెన్షన్ గా ఉంది. అవార్డు వస్తుందా లేదా అనే విషయంలో కొంచెం ఉత్కంఠ నెలకొంది. కానీ ఇదంతా చాలా అద్భుతంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ ఆమె ఇప్పుడు గర్భవతి. ఆమెకు ఆరు నెలలు. మా బేబీ మాకు అదృష్టాన్ని తీసుకొస్తుందని మేము నమ్ముతున్నామని పేర్కొన్నారు. రామ్ చరణ్ మాటలే నిజమై ఎట్టకేలకు అవార్డు లభించడంతో ఇప్పుడు రామ్ చరణ్ అభిమానులందరూ రామ్ చరణ్ కి పుట్టబోయే బిడ్డ అదృష్టం వల్లే ఈ అవార్డు లభించింది అంటూ కామెంట్లు చేస్తున్నారు.ఇక రెడ్ కార్పెట్ మీద రామ్ చరణ్ ఆయన భార్య ఉపాసన అద్భుతంగా కనిపించారు. ఇద్దరు బలే క్యూట్ కపుల్ అంటూ మెగా అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఇక కేవలం రామ్ చరణ్ మాత్రమే కాదు జూనియర్ ఎన్టీఆర్ తన భార్య ప్రణతితో రాజమౌళి భార్య రమతో... కీరవాణి భార్య శ్రీవల్లితో రాజమౌళి కుమారుడు కార్తికేయ తన భార్యతో సందడి చేశారు.

# ఆస్కార్ రావడం నా అదృష్టం

**పాటకోసం 19 నెలలు కష్టపడ్డా: చంద్రబోస్**

అస్కార్ అవార్డ్ గెలుచుకున్న ఆర్ఆర్ఆర్ మూవీలోని నాటు నాటు సాంగ్ ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఒక్కరి నోట మార్మోగుతుంది. ఇప్పటికే యూట్యూబ్, టిక్ టాక్ లో రికార్డులు క్రియేట్ చేయటమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఈ పాట ఎంతో ఫేమస్ అయ్యింది. ఈ క్రమంలోనే ఈ సాంగ్ కు ఆస్కార్ అవార్డ్ రావటం తెలుగు సినీ ఇండస్ట్రీకి మరో మైలురాయిగా భావిస్తున్నారు. ఆర్ఆర్ఆర్ మూవీలో పాట రాయటానికి దర్శకుడు రాజమౌళి దగ్గరకు వెళ్లినప్పుడు ఒకే ఒక విషయం చెప్పారు.. అచ్చ తెలుగులో ఉండాలి.. ఎక్కడా ఇంగ్లీష్ పదాలు వాడొద్దు.. అంతే కాకుండా ఎవర్నీ కించపరిచే విధంగా పదాలు ఉండకూడదు.. తిట్టినట్లు ఉండకూడదు.. కేవలం మన పౌరుషం.. మనలోని నిజాయితీ.. మన మట్టి మనిషి



జీవితాన్ని పాట ద్వారా ఆవిష్కరించగలిగితే చాలు అని స్పష్టం చేశారంట రాజమౌళి.. ఈ విధంగా పాట రాయటానికి చాలా కాలం పట్టిందన్నారు చంద్రబోస్. 90 శాతం పాట నెల రోజుల్లోనే అయిపోయిందని.. మిగతా 10 శాతం పాట కంప్లీట్ కావటానికి 19 నెలలు పట్టిందన్నారు చంద్రబోస్.. దీని కోసం 35 రకాలుగా పాడారని.. పలు రకాలుగా.. పలు విధాలుగా కొన్ని నెలల పాటు ప్రయోగం చేయటం జరిగిందన్నారు. ప్రతి పదం.. ప్రతి అక్షరం పూర్తి పాట రూపంలోకి తీసుకురావటానికి 19 నెలలు పట్టిందని.. ఆ కష్టానికి ఇప్పుడు ఆస్కార్ అవార్డ్ తో గుర్తింపు లభించిందన్నారు చంద్రబోస్. బాహుబలిలో పాటలు రాసే అవకాశం రాలేదు.. ఆర్ఆర్ఆర్ లో వచ్చిన అవకాశంతో.. ఏకంగా ఆస్కార్ అవార్డ్ రావటం జీవితానికి సార్థకత వచ్చిందన్నారు చంద్రబోస్. ఏకాగ్రత.. చిత్తశుద్ధి, నిజాయతీతో రాసిన పాటకు.. ప్రపంచ గుర్తింపు రావటం అనేది ఎంతో సంతోషాన్ని ఇస్తుందని.. అందులోనూ పూర్తిగా తెలుగులోనే.. తెలుగు సాహిత్యంతో ముడిపెట్టి.. ఒక్క ఆంగ్ల అక్షరం లేకుండా రాసిన పాటకు.. అంతర్జాతీయ అవార్డ్ ఆస్కార్ రావటం అనేది జీవితంలో మర్చిపోలేని ఘటన అన్నారు చంద్రబోస్

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com